TITLE CODE: APTEL16281

తెలుగు దినపత్రిక

# పీపుల్స్ మోటివేషన్

People's Motivation

ఆంధ్రప్రదేశ్ / తెలంగాణ

సంపుటి : 01 | సంచిక : 153 | ఎడిటర్ : ఎం. రమేష్ | శనివారం, మే 04, 2024 | పేజీలు : 08 | వెల రూ. 5.00/-

## ఎపిలో మోడీ ప్రచార షెడ్యూల్ ఖరారు

- రాష్ట్రంలో రెండ్రోజుల పాటు ప్రచారం
- బాబు, పవన్ కళ్యాణ్‌లతో కలసి ఎన్నికల ర్యాలీలు




అమరావతి,మే3(పీపుల్స్ మోటివేషన్) :

ఆంధ్రప్రదేశ్‌లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఎన్నికల ప్రచార షెడ్యూల్ ఖరారైంది. ప్రధాని రెండు రోజుల పాటు రాష్ట్రంలో ప్రచారం చేయనున్నారు. ఈనెల 6, 8 తేదీలలో ప్రధాని మోదీ, టీడీపీ, జనసేన అధినేతలు చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌ల ఉమ్మడి ప్రచార ▶ (మిగతా 2వ పేజీలో..)

## వృద్ధుల ప్రాణాలతో చెలగాటం

- పెన్షన్ కారణంగా ఇంకెంత మంది బలి
- నెకోరకంగా వీధుల్లోకి ఈడ్చి చంపుతారా
- మరోమారు ఘాటుగా విమర్శలు చేసిన షర్మిల



కడప,మే3(పీపుల్స్ మోటివేషన్):

రాష్ట్రంలో పింఛన్‌ల పేరుతో వృద్ధుల ప్రాణాలతో జగన్ ప్రభుత్వం చెలగాట మాట మాడుతోందని ఏపీపీసీ ఛీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ..

▶ (మిగతా 2వ పేజీలో..)

# ఆలోచించి ఓటు వేయండి

### ఉద్యోగుల గౌరవాన్ని కాపడేలా కౌన్సిలింగ్ విధానం

### పనిభారం తగ్గించేలా ఉద్యోగాల నియామకం

### ఉద్యోగులకు బహిరంగ లేఖ రాసిన చంద్రబాబు నాయుడు



అమరావతి, మే3(పీపుల్స్ మోటివేషన్) :

ఏపీ ప్రభుత్వ ఉద్యోగులకు తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు లేఖ రాశారు. ఈ ఎన్నికల్లో ఆలోచించి సరైన నిర్ణయం తీసుకోవాలని కోరుతూ లేఖ రాశారు. ఉద్యోగులు తమ పోస్టింగ్‌లు, బదిలీల కోసం రాజకీయ నాయకుల చుట్టూ తిరగకుండా, వారి గౌరవాన్ని పెంచేందుకు రాష్ట్రంలో మొదటిసారిగా కౌన్సిలింగ్ విధానాన్ని టీడీపీ ప్రభుత్వం తీసుకొచ్చిందని గుర్తుచేశారు. ఉద్యోగులపై పనిభారాన్ని తగ్గించేందుకు వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేసిందన్నారు.శాంతి భద్రతల పరిరక్షణ కోసం పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ద్వారా కానిస్టేబుల్, ఎస్ఐ ఉద్యోగ ఖాళీలను కూడా భర్తీ చేసిందని తెలిపారు. విద్యలో నాణ్యత పెంచేందుకు 11 డీఎస్సీల ద్వారా లక్షలాది ఉపాధ్యాయ ఉద్యోగాలు భర్తీ చేశామని చెప్పారు. అంగన్‌వాడీ ఉద్యోగుల జీతాలను రూ.4,200 నుంచి రూ.10,500కు పెంచినట్లు వివరించారు. ఉద్యోగులకు పండుగ అడ్వాన్సు అందించి, ఉద్యోగ సంఘాల నాయకులతో స్నేహపూర్వక చర్చలు జరిపి వారి సమస్యలు పరిష్కరించినట్లు చెప్పారు. అంధప్రదేశ్ రాష్ట్ర విభజన జరిగిన అనంతరం ఆర్థిక పరిస్థితి దయనీయంగా ఉన్నప్పటికీ రాష్ట్ర భవిష్యత్ కోసం కష్టపడి పనిచేసే ప్రభుత్వ ఉద్యోగులను నిరాశ పరచకూడదని 2015 వేతన సవరణలో 43? ఫిట్‌మెంట్ ఇచ్చామని ఉద్ఘాటించారు. రిటైర్డ్ ఉద్యోగులకు ఇవ్వాల్సిన అన్ని అర్థిక ప్రయోజనాలను ఏనాడూ వెనుకాడకుండా సకాలంలో అందించిన విషయం మీ అందరికీ తెలుసునని ▶ (మిగతా 2వ పేజీలో..)

## రాయబరేలి, అమేఠీలలో కాంగ్రెస్ నామినేషన్లు

- రాయబరేలి నుంచి రాహుల్ నామినేషన్ దాఖలు
- హాజరైన సోనియా, ప్రియాంక, మల్లికార్జున ఖర్గే
- అమేఠీలో నామినేసన్ వేసిన కిషన్ లాలా శర్మ





లక్నో,మే3(పీపుల్స్ మోటివేషన్):

రాయబరేలి, అమేఠీ అభ్యర్థులను ప్రకటించడం ఆలస్యం..ఆ ఇద్దరు అభ్యర్థులు శుక్రవారం నామినేషన్లు వేశారు. రాయబరేలిలో రాహుల్ నామినేసన్ వేయగా అగ్రనేతలు తరలివచ్చారు. తల్లి సోనియా వెంటరాగా రాహుల్ నామినేషన్ దాఖలు చేశారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీని రాయ్ బరేలీ నుంచి ఎంపీగా ఎంపిక చేయగా నామినేషన్ దాఖలు చేశారు. జిల్లా మేజిస్ట్రేట్ కార్యాలయంలో నామినేషన్ పత్రాలను సమర్పించారు. రాహుల్ వెంట సోనియా గాంధీ, సోదరి ప్రియాంక గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, రాబర్ట్ వాద్రా ఉన్నారు. సోనియా గాంధీ రాజ్యసభకు ఎంపిక కావడంతో రాయ్ బరేలీ నుంచి ఈ సారి రాహుల్ పోటీ చేస్తున్నారు. రాయ్‌బరేలీ నుంచి ▶ (మిగతా 2వ పేజీలో..)

## చంద్రబాబు మేనిఫెస్టోలో కానరని పెన్షన్

- బాబు మేనిఫెస్టోలతో మేజిక్ చేస్తాడు
- వాటిని నమ్ముకుంటే అధోగతే
- చంద్రబాబును నమ్మితే చంద్రముఖిని లేపినట్లే
- ప్రకాశం, పల్నాడు జిల్లాల్లో సిఎం జగన్ ప్రచారం



ఒంగోలు/గుంటూరు,మే3(పీపుల్స్ మోటివేషన్) :

ఏపీలో అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు కీలక దశకు చేరుకున్నాయి. అధికార ప్రతిపక్ష పార్టీలు మేనిఫెస్టో కూడా ప్రకటించిన నేపథ్యంలో ప్రస్తుతం చర్చంతా మేనిఫెస్టోలోని హామీల మీదనే జరుగుతోంది. ప్రస్తుతం ఉన్న పథకాలకే నగదు పెంచి వైసీపీ మేనిఫెస్టో రూపొందించగా, సూపర్6 అంటూ జనాకర్షక పథకాలతో మేనిఫెస్టో రూపొందించారు చంద్రబాబు. ఈ క్రమంలో సీఎం జగన్ కూటమి మేనిఫెస్టో మీద ఘాటైన వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు పెన్షన్ హామీని మేనిఫెస్టో నుండి అప్పుడే ఎత్తేశారని, చంద్రబాబు మేనిఫెస్టో మాయలను నమ్మొద్దని ▶ (మిగతా 7వ పేజీలో..)

## యువతను గంజాయి మత్తుకు బానిసలు చేశారు

- ముఠా కూలీలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తాం
- వైకాపా ప్రభుత్వం తీరుపై మండిపడ్డ జనసేనాని



2

## వీడియో కాన్ఫరెన్స్ వద్దు.. నేరుగా విచారణకు హాజరవుతా : కవిత

**న్యూఢిల్లీ,మే3(పీపుల్స్ మోటివేషన్):** ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న బీఆర్ఎస్ నాయకురాలు, ఎమ్మెల్సీ కవిత జ్యూడీషియల్ కస్టడీ మే 7వ తేదీతో ముగియనుంది. దీంతో ఆమెను అధికారులు కోర్టు ముందు హాజరుపరచనున్నారు. అయితే, తనను కోర్టుకు నేరుగా హాజరుపరచాలని.. వీడియో కాన్ఫరెన్స్ వద్దని కోర్టును కవిత కోరారు. ఈ మేరకు కోర్టుకు దరఖాస్తు చేసుకున్నారు. ఢిల్లీ మద్యం పాలసీ కుంభకోణం కేసులో ఎమ్మెల్సీ కవిత విచారణ ఖైదీగా తీహార్ జైల్లో జ్యూడీషియల్ కస్టడీలో ఉన్నారు. అయితే, గతంలో కస్టడీ ముగిసినప్పుడు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆమెను అధికారులు కోర్టు ధర్మాసనం ఎదుట హాజరుపరిచారు . ఇప్పుడు కూడా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విచారణకు హాజరుపరిచే అవకాశం ఉంది. దీంతో.. ఈ విచారణకు నేరుగా హాజరుపరచాలని కోరుతూ కోర్టు అప్లికేషన్ పెట్టుకున్నారు. ఈ కేసులో కవిత అరెస్టైనప్పటి నుంచి నాలుగుసార్లు కస్టడీని రౌస్ అవెన్యూ కోర్టు ధర్మాసనం పొడించింది. కోర్టుకు హాజరైన సందర్భంగా కుటుంబ సభ్యులను కలిసే అవకాశం ఏర్పడింది. అయితే, గతంలో కోర్టులో విచారణకు హాజరైన కవిత.. మీడియాతో మాట్లాడారు.

## ఐఆర్‌టిసి దివ్య దక్షిణ యాత్ర

మే 25 నుంచి 9 రోజుల టూర్

*హైదరాబాద్,మే3(పీపుల్స్ మోటివేషన్): పర్యాటకులు, భక్తుల కోసం ప్రత్యేకించి మే 25 నుంచి 9 రోజుల పాటు భారత్ గౌరవ్ రైలు 'దివ్య దక్షిణ యాత్ర'కు బయలుదేరుతుందని ఐఆర్‌సీటీసీ అధికారులు తెలిపారు. సికింద్రాబాద్ నుంచి బయలుదేరే ప్రత్యేక రైలు యాత్రలో భాగంగా పర్యాటకులు, భక్తులు తిరువణ్ణామలై (అరుణాచలం), రామేశ్వరం, మధురై, కన్యాకుమారి, త్రివేంద్రం, తిరుచ్చి, తంజావూరు క్షేత్రాలను సందర్శించేందుకు ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు. పర్యాటకులు సికింద్రాబాద్ స్టేషన్‌తో పాటు కాజీపేట, వరంగల్, ఖమ్మం, విజయవాడ, తెనాలి, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట స్టేషన్‌లలో దివ్యదక్షిణ యాత్ర రైలులో ఎక్కడానికి, దిగడానికి అవకాశం ఉంటుందన్నారు. రైలులోనే ఉదయం అల్పాహారం, కాఫీ లేదా టీ, మధ్యాహ్నం భోజనం, రాత్రి అల్పాహారం అందించనున్నట్టు పేర్కొన్నారు. జూన్ 2న తిరిగి వచ్చే ఈ రైలులో ఒకొక్కరికీ సెకండ్ క్లాస్ ఏసీలో రూ.28,450, థర్డ్ క్లాస్ ఏసీ రూ.21,900లు, స్లీపర్‌లో రూ.14,250లుగా చార్జీ ఖరారు చేసినట్టు తెలిపారు. మరిన్ని వివరాలకు ఐఆర్‌సీటీసీ (సౌత్ సెంట్రల్‌జోన్) సికింద్రాబాద్ మొబైల్ నంబర్ 92814 95845, 92814 95843, 97013 60647లలో సంప్రదించవచ్చని సూచించారు.*

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# ఆలోచించి ఓటు వేయండి

(మొదటి పేజీ తరువాయి)

చెప్పుకొచ్చారు. ఎంతటి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ప్రతి నెల 1వ తేదీన జీతాలు ఇవ్వడంలో ఏనాడూ వెనకాడ లేదని అన్నారు. 'నేడు గత 5 సంవత్సరాలుగా మీరు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను, మీ ఇబ్బందులను నేను కళ్లారా చూశాను. నెలల తరబడి జీతాలు రాక, ఆర్థిక ఇబ్బందుల వల్ల ఆత్మహత్యలు చేసుకున్న ఉద్యోగ కుటుంబాల దీనగాథలు చూసి చలించిపోయాను. జీవితాంతం కష్టపడి దాచుకున్న డబ్బులు చేతికందక ఎందరో ఉద్యోగుల పిల్లల చదువులు, పెళ్లిళ్లు ఆగిపోవడం వంటి కన్నీటి గాథలు, మీ హక్కుల కోసం ఉద్యమించిన వారిపై పగబట్టి ఈ సైకో ప్రభుత్వ కక్ష సాధింపు చర్యలు చూసి సహించలేకపోయాను. వైసీపీ ప్రభుత్వం ఎఖీ కన్నా ఫిట్‌మెంట్ తగ్గించి ఉద్యోగుల చరిత్రలో ఎన్నడూలేని విధంగా రివర్స్ పీఆర్సీ ప్రకటించింది. పెన్షనర్లకు అదనపు క్వాంటం పెన్షన్ తగ్గించి వృద్ధుల జీవితాల్లో ఆనందాన్ని దూరం చేసింది. వారం రోజుల్లో సీపీఎస్‌ను రద్దు చేస్తామని హామీ ఇచ్చి.. ఆ హామీని తుంగలో తొక్కి ఉద్యోగులను మోసగించడమే కాకుండా వారి ఆత్మహత్యలకు కారణమైంది. విద్యారంగంలో జీవో నెం.117 తీసుకువచ్చి పాఠశాలల విలీనంతో ఉపాధ్యాయ పోస్టులు రద్దుచేసి, 12,600 పాఠశాలలను ఏకోపాధ్యాయ పాఠశాలలుగా మార్చింది. తద్వారా విద్యావ్యవస్థను అస్తవ్యస్తం చేసి విద్యా ప్రమాణాల స్థాయిని దిగజార్చింది. పదవీ విరమణ ఉద్యోగులకు రావలసిన బకాయిలన్నింటినీ 2029లో చెల్లిస్తామని, పెన్షనర్లు ఎంతగానో వేచిచూసే గ్రాట్యూటీ అందుకోకుండా జీవో ఇచ్చింది. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేశామంటూ వారిని గాలికి వదిలేసింది. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ఉద్యోగులకు మెరుగైన పీఆర్సీ అందించి, సకాలంలో జీతాలు, పెన్షన్లు, ఇతర అన్ని ఆర్థిక ప్రయోజనాలను చెల్లించే ఏర్పాటు చేస్తుంది. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులను వైసీపీ నాయకులు అవమాన పరుస్తున్నారు. మేము అధికారంలోకి వచ్చాక వారి గౌరవాన్ని కాపాడుతాం. ఉద్యోగులందరికీ ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించి స్నేహపూర్వక పరిస్థితులు నెలకొల్పుతాం. నేటి అప్రజాస్వామ్య, నియంతృత్వ పాలనతో గూండాయిజం, ఫ్యాక్షనిజంతో రాష్ట్రం మళ్లీ 30 ఏళ్లు వెనక్కివెళ్లిపోయింది. ఒక్క ఛాన్స్ నినాదాన్ని నమ్మినందుకు రాష్ట్ర భవిష్యత్ అంధకారమైంది. బ్రాండ్ ఇమేజ్ నాశనమైంది. రాష్ట్రం తీరని అప్పుల ఊబిలో కూరుకుపోయింది. మన అందరి కలలు సాకారం కావడానికి, రాబోయే తరాలకు మంచి భవిష్యత్ అందించడానికి, రాష్ట్రానికి పూర్వ వైభవం తీసుకురావడానికి కలసికట్టుగా పని చేద్దాం. ఎవరిది ప్రజాస్వామ్యం? ఎవరిది అప్రజాస్వామ్యం? ఎవరిది ఉద్యోగుల సంక్షేమ ప్రభుత్వం? ఎవరిది ఉద్యోగుల అణచివేత ప్రభుత్వం? భయం గుప్పిట్లో నుంచి బయటకు రండి! ఆలోచించండి ! చర్చించండి ! చైతన్య పరచండి! సరైన నిర్ణయం తీసుకోండి !!! ఓటు వేసే ముందు ఒక్క క్షణం ఆలోచించండి' అని చంద్రబాబు కోరారు.

## ఎపిలో మోడీ ప్రచార షెడ్యూల్ ఖరారు

(మొదటి పేజీ తరువాయి)



సభలు నిర్వహించ నున్నారు. ఈనెల 6వ తేదీ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రాజమండ్రి ఎయిర్‌పోర్టుకు మధ్యాహ్నం మూడు గంటలకు చేరుకోను న్నారు. అక్కడి నుంచి వేమగిరి చేరుకుని చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్‌తో కలిసి ఎన్నికల సభలో పాల్గొంటారు. 6వ తేదీ సాయంత్రం 5 గంటల 45 నిమిషాలకు విశాఖపట్నం ఎయిర్ పోర్టుకు ప్రధాని వెళ్లనున్నారు. సాయంత్రం 5 :55 గంటలకు అనకాపల్లి చేరుకొని బీజేపీ ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్‌కు మద్దతుగా మోదీ ప్రచారం చేస్తారు. ఈ సభలో మోదీ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లు ప్రసంగించనున్నారు. అలాగే ఈనెల 8వ తేదీన బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు తిరుపతికి మోదీ చేరుకుంటారు. పీలేరు అసెంబ్లీ పరిధిలో కలికిరి సభ ప్రాంగణం వద్దకు మధ్యాహ్నం 3 గంటలకు రానున్న ప్రధాని.. రాజంపేట బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డికి, ఇతర అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం చేయనున్నారు. మోదీ సభలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లు సభలో పాల్గొననున్నారు. 8న సాయంత్రం 4 గంటలకు గన్నవరం ఎయిర్‌పోర్టుకు వెళ్లనున్నారు. సాయంత్రం 5 గంటలకు ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం వద్దకు మోదీ రానున్నారు. ఇందిర గాంధీ మున్సిపల్ స్టేడియం నుంచి బెంజ్ సర్కిల్ వరకు ఎన్డీఏ అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ మోదీ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లు రోడ్ షోలో పాల్గొననున్నారు.

## వృద్ధుల ప్రాణాలతో చెలగాటం

(మొదటి పేజీ తరువాయి)

వృద్ధులను ఒక్కో నెల ఒక్కోరకంగా వీధుల్లోకీడ్చి పొట్టన పెట్టుకుంటున్నారని మండిపడ్డారు. వృద్ధుల ఉసురు కొట్టుకోవద్దని సీఎస్‌కు సూచిస్తున్నానన్నారు. వైసీపీ నవరత్నాలు నవ సందేహాలుగా మారాయని.. ఉద్యోగులు పడుతున్న కష్టాలు అన్నీ ఇన్నీ కావని తెలిపారు. వైఎస్ సీఎంగా ఉన్నప్పుడు ఉద్యోగులకు ఫ్రీడమ్ ఇవ్వడంతో పాటు కలుపుకుపోయే వారని గుర్తుచేశారు. మరి అయన బిడ్డ జగన్ చిన్నచూపు చూస్తున్నారని విమర్శించారు. బహిరంగంగా బొత్స లాంటి వారు బెదిరించడం ఏంటి అని ప్రశ్నించారు. ప్రభుత్వ ఉద్యోగులు అసంతృప్తితో ఉన్నారని.. వారి గొంతు నొక్కడం సరికాదన్నారు. ఓపీఎస్ కోసం పోరాడుతూనే ఉన్నారన్నారు. ఏ విషయం తీసుకున్నా ఇవ్వడం లేదని.. ఉద్యోగులను అన్ని విధాలా ఇబ్బందులు పెడుతున్నారని తెలిపారు. ఉద్యోగుల హెచ్‌ఆర్‌లోను కోత పెట్టారని విమర్శించారు. 12వ పీఆర్‌సీ కూడా అమలు చేయకుండా కోత పెట్టారన్నారు. ఉద్యోగులను అన్నివిధాలా జగన్ మోసం చేశారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఓపీఎస్‌ను అమలు చేస్తుందని హామీ ఇచ్చారు. మేనిఫెస్టోకు కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. రాష్టంలో 2లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామన్నారు. వైసీపీ పార్టీకి మేలు చేయాలని ఇంత ఘోరంగా వ్యవహరించడం దారుణమన్నారు. ప్రజాధనాన్ని జీతంగా తీసుకుంటూ పార్టీకి అనుకూలంగా పని చెయ్యడం సీఎస్‌కు తగదంటూ వ్యాఖ్యలు చేశారు. ఐఏఎస్ అధికారులను తమకు అనుకూలంగా వాడుకోవడం సరికాదని షర్మిల పేర్కొన్నారు.

## కాళేశ్వరంతో పెద్దపల్లికి లాభం లేదు

- కమిషన్ల కోసమే కాళేశ్వరం కట్టారు
- పెద్దపల్లి కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వివేక్ విమర్శలు

ధర్మపురి, మే3(పీపుల్స్ మోటివేషన్):

కాళేశ్వరంతో పెద్దపల్లికి ఉపయోగం ఏమీ లేదని, పెద్దపల్లి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ అన్నారు. ధర్మపురిలో జనజాతర సభలో మాట్లాడిన ఆయన.. పెద్దపల్లికి కాకా వెంకటస్వామి ఎంతో కృషి చేశారని చెప్పారు. కాకా హయాంలోనే పెద్దపల్లి సెగ్మెంట్‌అభివృద్ధి జరిగిందని అన్నారు. కాకా ప్రపోజ్ చేసిన ప్రాణహిత చేవెళ్లను కేసీఆర్ పక్కన పెట్టి.. కమిషన్ల కోసం కేసీఆర్ కాళేశ్వరం కట్టారని ఆరోపించారు. గోదావరి నీళ్లను మనకు దక్కకుండా చేశారు.. ఇక్కడి వాళ్లకు నీళ్లు లేకుండా మళ్లించుకుపోయారని విమర్శించారు. కాళేశ్వరంతో పెద్దపల్లికి ఉపయోగం ఏమీ లేదన్నారు. తాను సొంతంగా 500 మందికి ఉద్యోగాలిప్పించానని గడ్డం వంశీకృష్ణ చెప్పారు. కేంద్రం నుంచి తనకు 6 పేటెంట్లు లభించాయన్నారు. ఎంపీగా గెలిచి నియోజకవర్గానికి నిధులు తీసుకొస్తానని చెప్పారు. పెద్దపల్లికి ప్రభుత్వ సంస్థలను తీసుకొచ్చే బాధ్యత తనదన్నారు. పంద్రాగస్టు కల్లా రుణమాఫీ చేసి తీరుతామని చెప్పారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేసీఆర్ పై చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ విమర్శలు చేశారు. తెలంగాణ వచ్చాక కేవలం కేసీఆర్ ఫ్యామిలీ ఆస్తులు పెరిగాయని ఆరోపించారు. కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పుల కుప్ప చేశారని ఫైర్ అయ్యారు. మొన్న అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్ కు చెంప దెబ్బ కొట్టారని విమర్శించారు. కాంగ్రెస్ ఉన్నప్పుడు గ్యాస్ ధర రూ. 460 ఉంటే మోదీ వచ్చాక రూ. 12వందలు చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే సీఎం రేవంత్ రెడ్డి రూ. 500కే గ్యాస్ సిలిండర్ ఇచ్చారని చెప్పారు. కాంగ్రెస్ లీడర్ల పై ఒత్తిడి తేవడానికే ఈడి పని చేస్తుందని తెలిపారు. జగిత్యాల జిల్లా ధర్మపురిలో కాంగ్రెస్ పార్టీ జనగర్జన సభలో వివేక్ వెంకటస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రూ. 2లక్షల రుణమాఫీ చేస్తామని వెల్లడించారు. ఎలక్షన్ కోడ్ రావడం వల్ల కొన్ని స్కీంలు ఆగిపోయాయని తెలిపారు. రుణమాఫీ చేస్తే కాంగ్రెస్ గెలుస్తుందనే పీఎం మోదీ ఆపించారని చెప్పారు వివేక్ వెంకటస్వామి. ఎలక్షన్ అయిపోగానే ఖచ్చితంగా బ్యాంకర్లతో మాట్లాడి రుణమాఫీ చేస్తామని తెలిపారు. బీజేపీ రాముడి పేరు చెప్పి ఓట్లు అడుగుతుందని విమర్శించారు. కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యమని తెలిపారు. ప్రజా సేవ చేయడానికే వంశీ వస్తున్నారని కాకాకు అండగా ఉన్నట్టే వంశీకి ఉండి గెలిపించాలని వివేక్ వెంకటస్వామి కోరారు.

## ఫోన్‌ట్యాపింగ్ పేరుతో అసత్యప్రచారాలు

- లోక్‌సభ ఎన్నికల ముందు బద్నాం చేసే యత్నాలు
- అడ్డుకోవాలంటూ హైకోర్టులో బిఆర్ఎస్ పిటిషన్

హైదరాబాద్, మే3(పీపుల్స్ మోటివేషన్):

తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. మాజీ సీఎం కేసీఆర్ కోసమే ఫోన్ ట్యాపింగ్ చేశామంటూ మాజీ పోలీసు అధికారి రాధాకిషన్ పోలీసులకు ఇచ్చిన వాంగ్మూలం నేపథ్యంలో శుక్రవారం ఆసక్తికర పరిణామం జరిగింది. లోక్‌సభ ఎన్నికల సందర్భంగా ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో బీఆర్ఎస్‌పై అసత్య ప్రచారాలు చేస్తున్నారంటూ తెలంగాణ హైకోర్టులో బీఆర్ఎస్ పిటిషన్ దాఖలు చేసింది. ఇప్పటికే ఎలక్షన్ కమిషన్‌కు ఈ వ్యవహారంపై ఫిర్యాదు చేశామని, అయినప్పటికీ పట్టించుకోవడం లేదని పిటిషన్‌లో బీఆర్ఎస్ పేర్కొంది. ఫోన్ టాపింగ్ వ్యవహారంలో బీఆర్ఎస్ నేతలపై ప్రచారం చేస్తున్న నేతలపై చర్యలు తీసుకోవాలని పిటిషనర్ కోరారు. పలు సందర్భాల్లో బీఆర్ఎస్ నాయకులపై చేసిన ఆరోపణలను పిటిషనర్ కోర్టుకు సమర్పించారు. తమ ఫిర్యాదుపై ఎలక్షన్ కమిషన్ చర్యలు తీసుకునేలా ఆదేశించాలని కోరారు. శుక్రవారం ఈ ఫిర్యాదుపై స్పందిస్తామని ఎలక్షన్ కమిషన్ కోర్టుకు తెలిపింది. ఫోన్ ట్యాపింగ్ ద్వారా ప్రణీత్‌కుమార్ అందించే వివరాలతో.. కేసీఆర్ రాజకీయ ప్రత్యర్థులను, వారికి ఆర్థిక సాయం అందించేవారిని బెదిరించి లొంగదీసుకునేవారమని, సివిల్ తగాదాల్లో సెటిల్మెంట్లు చేసేవారమని, ఎన్నికల్లో వారి నగదు తరలింపును అడ్డుకునేవారమని చెప్పారు. బీఆర్ఎస్ డబ్బు రవాణాకు సహకరించేవారమని తెలిపారు. గత నెల 3 నుంచి 10వ తేదీ వరకు దర్యాప్తు అధికారులు రాధాకిషన్‌ను కస్టడీలోకి తీసుకుని, విచారించిన విషయం తెలిసిందే..! ఆ క్రమంలో గత నెల 9వ తేదీన సేకరించిన వాంగ్మూలంలో.. రాధాకిషన్ పలుమార్లు అప్పటి సీఎం కేసీఆర్ పేరును ప్రస్తావించారు. పెద్దాయన(కేసీఆర్)కు చిన్న విమర్శ ఎదురైనా చిరాకు పడేవారు. అందుకే.. ఎక్కడా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు, ఆందోళనలు జరగకుండా అణచివేసేవాళ్లం అని వాంగ్మూలంలో రాధాకిషన్ పేర్కొన్నారు.

## యువతను గంజాయి మత్తుకు బానిసలు చేశారు

- ముఠా కూలీలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తాం
- వైకాపా ప్రభుత్వం తీరుపై మండిపడ్డ జనసేనాని



ఏలూరు, మే3(పీపుల్స్ మోటివేషన్):

వైకాపా ప్రభుత్వం యువతను గంజాయి మత్తుకు బానిస చేసిందని జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ విమర్శించారు. రాష్ట్ర భవిష్యత్‌కు ఈ ఎన్నికలు ఎంతో కీలకమని, ఆలోచించి ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ఏలూరు జిల్లా కైకలూరులో నిర్వహించిన వారాహి విజయభేరి సభలో పవన్ ప్రసంగించారు. భవన నిర్మాణ కార్మికుల కోసం గళమెత్తిన పార్టీ జనసేన అని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఠా కూలీలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజలు భయపడకుండా బతకాలన్నదే తన కోరికన్న పవన్.. సమస్యల పరిష్కార బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని భరోసా ఇచ్చారు. 'వైకాపా పాలనలో 112 మంది జర్నలిస్టులపై దాడులు జరిగాయి. 430 కేసులు నమోదు చేశారు. మీడియాను కట్టడి చేసేందుకు జీవో నెంబర్ 1 తీసుకొచ్చారు. అసెంబ్లీలో చర్చ జరగకుండానే, భూములు దోచేసే చట్టం తీసుకొచ్చారు. మన ఆస్తి.. మనదని రుజువు చేసుకోవాలా? 90 రోజుల్లో రుజువు చేసుకోకపోతే దోచుకుంటారా? వంద గజాల భూమి ఉన్న వ్యక్తి కూడా న్యాయం కోసం హైకోర్టు తలుపు తట్టాలా?' అని పవన్ ప్రశ్నించారు. అధికారంలోకి రాగానే కైకలూరు నియోజకవర్గంలో ఈఎస్ఐ ఆస్పత్రి నిర్మిస్తానని హామీ ఇచ్చారు.

## ఎన్నికల వేళ వైఎస్ అవినాశ్‌కు ఊరట

- దస్తగిరి పిటిషన్ రద్దు చేసిన హైకోర్టు

హైదరాబాద్, మే3(పీపుల్స్ మోటివేషన్):

వైఎస్ వివేకా హత్య కేసులో శుక్రవారం కీలక పరిణామం చోటు చేసుకుంది. తెలంగాణ హైకోర్టులో వైఎస్ అవినాష్ రెడ్డికి ఊరట లభించింది. ఆయన బెయిల్ రద్దు చేయాలని దాఖలైన పిటిషన్ ను హైకోర్టు కొట్టేసింది. అవినాష్ రెడ్డి బెయిల్ రద్దు చేయాలని ఈ కేసులో అప్రూవర్ గా మారిన దస్తగిరి తెలంగాణ ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఆయన సాక్షులను ప్రభావితం చేస్తున్నారని.. బెయిల్ రద్దు చేయాలని కోరారు. దస్తగిరి తరపున జై భీమ్ రావ్ భారత పార్టీ అధ్యక్షులు జడ శ్రవణ్ కుమార్ వాదనలు వినిపించారు. ఇరువైపులా వాదనలు విన్న న్యాయస్థానం ఈ పిటిషన్ రద్దు చేస్తూ.. అవినాష్ రెడ్డికి బిగ్ రిలీఫ్ ఇచ్చింది. ఈ క్రమంలో ఎన్నికల వేళ ఆయనకు భారీ ఊరట దక్కింది. అలాగే, ఇదే కేసులో అవినాష్ తండ్రి వైఎస్ భాస్కర్ రెడ్డికి బెయిల్ మంజూరు చేసింది. ఇక, ఉదయ్ కుమార్ రెడ్డి, సునీల్ కుమార్ యాదవ్ బెయిల్ పిటిషన్ ను కోర్టు కొట్టేసింది. కాగా, వివేకా హత్య కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న అవినాష్ రెడ్డికి తెలంగాణ హైకోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసిన విషయం తెలిసిందే. ఈ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ దస్తగిరి కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.

## రాయబరేలి, అమేఠీలలో కాంగ్రెస్ నామినేషన్లు

(మొదటి పేజీ తరువాయి)

దినేష్ ప్రతాప్ సింగ్‌ను బీజేపీ పోటీకి దింపింది. అయితే ఇక్కడ ప్రియాంక పోటీ చేస్తారని అంతా భావించారు. కానీ ఆమె ఎందుకనో దూరంగా ఉన్నారు. మరోవైపు అమెథీ నుంచి కిశోరీ లాల్ శర్మ నామినేషన్ వేశారు. ఈ రెండు స్థానాలకు మే 20న ఎన్నికలు జరగనున్నాయి. నామినేషన్లకు శుక్రవారం చివరితేదీ కావడంతో రాహుల్ నామినేషన్ వేశారు. వయోనాడ్ సిట్టింగ్ ఎంపీగా ఉన్న రాహుల్ మరోసారి అక్కడి నుంచే పోటీచేశారు. ఏప్రిల్ 26న అక్కడ పోలింగ్ పూర్తయ్యింది. ఇకపోతే చాలకాలం తరవాత గాంధీయేతరులకు అమేథీలో టిక్కెట్ ఇచ్చారు. అమేఠీ లోక్‌సభ స్థానం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కిషోరీ లాల్ శర్మ నామినేషన్ వేశారు. శుక్రవారం అమేఠీ రిటర్నింగ్ అధికారికి ఆయన తన నామినేషన్ పత్రాలు సమర్పించారు. అయితే అమేఠీ, రాయ్ బరేలీ నుంచి రాహుల్, ప్రియాంక గాంధీలు బరిలో దిగుతారంటూ నిన్న మొన్నటి వరకు ఊహాగానాలు ఊపందుకొన్నాయి. ఇంకా చెప్పాలంటే.. గాంధీ కుటుంబానికి ఈ రెండు లోక్‌సభ స్థానాలు కంచుకోటలన్న సంగతి అందరికీ తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ రెండు స్థానాల నుంచి వీరిద్దరు బరిలో దిగుతున్నారంటూ... అటు మీడియాలో ఇటు సోషల్ మీడియాలో ఓ ప్రచారం జోరుగా సాగింది. ఈక్రమంలో అమేఠీ, రాయ్‌బరేలీ 'అభ్యర్థుల' ఎంపికపై పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే కసరత్తు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జైరాం రమేష్ బుధవారం ప్రకటించారు. ఆ యా స్థానాలకు అభ్యర్థుల ఎంపిక 24 లేదా 30 గంటల్లో తేలుతుందని ఈ సంద్భంగా ఆయన స్పష్టం చేశారు. దీంతో గాంధీ కుటుంబానికి అత్యంత సన్నిహితుడిగా పేరున్న కిషోరీ లాల్ శర్మను అమేఠీ ఎంపీ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఎంపిక చేసింది. మరోవైపు రాయ్‌బరేలీ ఎంపీ అభ్యర్థిగా రాహుల్ గాంధీ పోటీ చేయనున్నారని ప్రకటించింది. ఇక కేరళలోని వాయనాడ్ ఎంపీ అభ్యర్థిగా రాహుల్ పోటీకి దిగారు. లోక్‌సభ స్థానానికి ఇప్పటికే ఎన్నికలు జరిగాయి. అయితే అమేఠీ ఎంపీ అభ్యర్థిగా గాంధీ కుటుంబంలోని వ్యక్తిని కాకుండా బయట వ్యక్తిని బరిలో దింపడంతో కాంగ్రెస్ పార్టీపై బీజేపీ అగ్రనేతలు వ్యంగ్య బాణాలు సంధిస్తున్నారు. అమేఠీ నుంచి బరిలో దిగితే ఓటమి తప్పదనే విషయం గాంధీ కుటుంబానికి అర్థమైందని అంటున్నారు.అందుకే వారు మరో స్థానాన్ని ఎంచుకున్నారని బీజేపీ నేతలు విమర్శలు గుప్పిస్తున్నారు. ఆ క్రమంలో గాంధీ కుటుంబంలోని వారిని కాకుండా బయట వ్యక్తిని బరిలో దింపడంతో.. ఎన్నికల ముందే ఓటమి తథ్యమని గాంధీ కుటుంబం అర్థమైందని బీజేపీ నేతలు ఆరోపణలు సంధిస్తున్నారు. ఇక అమేఠీ నుంచి బీజేపీ అభ్యర్థిగా కేంద్ర మంత్రి స్మృతీ ఇరానీ బరిలో దిగారు. గత ఎన్నికల్లో అంటే.. 2019లో ఇదే స్థానం నుంచి బరిలో దిగిన రాహుల్ గాంధీ... స్మృతీ ఇరానీ చేతిలో ఓటమి పాలైన సంగతి తెలిసిందే.


## ఎక్సైజ్ ఎస్ఐ అనుమానాస్పద మృతి

రాజన్నసిరిసిల్ల, మే3(పీపుల్స్ మోటివేషన్):

ఎక్సైజ్ ఎస్ఐ అనుమానాస్పదంగా చెందిన సంఘటన రాజన్నసిరిసిల్ల జిల్లాలోని ఎల్లారెడ్డిపేటలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. ఖమ్మం జిల్లాకు చెందిన కాళి ప్రసాద్(58) అనే ఎక్సైజ్ ఎస్ఐ ఎల్లారెడ్డిపేటకు బదిలీపై ఫిబ్రవరి నెలలో వచ్చారు. ఎల్లారెడ్డిపేటలో రూమ్ అద్దెకు తీసుకొని నివాసం ఉంటూ విధులు నిర్వహిస్తున్నారు. అద్దె ఇంట్లో విగతజీవిగా పడి ఉండడంతో ఇంటి యజమాని పోలీసులకు సమాచారం ఇచ్చాడు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ప్రసాద్ కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నట్టు సమాచారం. ఎక్సైజ్ డిపార్టుమెంట్ ఉన్నతాధికారులు ఘటనా స్థలానికి పరిశీలిస్తున్నారు. ఎవరైనా హత్య చేశారా? లేక గుండె పోటుతో చనిపోయాడా? అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టమ్ రిపోర్టు వచ్చిన తరువాత నిజాలు బయటకు వస్తాయి.

# టిడిపిలో చేరిన వైసీపీ రాష్ట్ర మహిళా కార్యదర్శి జమీలా బేగం





**కర్నూలు, మే 03 (పీపుల్స్ మోటివేషన్):-**

వైసీపీ రాష్ట్ర మహిళా కార్యదర్శి సయ్యద్ జమీలా బేగం తెలుగుదేశం పార్టీలో చేరారు. కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టి.జి భరత్ సమక్షంలో ఆమె టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. టి.జి భరత్ ఆమెతో పాటు 22వ వార్డుకు చెందిన మహిళలు, యువకులకు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జమీలా బేగం మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. టి.జి భరత్ లాంటి విజన్ ఉన్న నాయకుడితోనే కర్నూలు ప్రజలకు సరైన సంక్షేమం, అభివృద్ధి ఉంటుందన్నారు. కర్నూల్లోని యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు టి.జి భరత్ కృషి చేస్తారన్న నమ్మకం తనకుందన్నారు. నిస్వార్థంగా ప్రజాసేవ చేసే నాయకుడు టి.జి భరత్ అని ఆమె కొనియాడారు. పార్టీలో చేరిన వారిలో భగత్, అపర్ణ, తహేరా, రాణి, చిన్న, తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు నాగరాజు యాదవ్, సీనియర్ నాయకులు రామాంజనేయులు, మోయిన్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలు ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటా..





- **కర్నూలు టిడిపి అభ్యర్థి టి.జి భరత్**
- **ఎన్.ఆర్ పేటలో టి.జి భరత్ భరోసా యాత్ర**
- **టి.జి భరత్‌తో కలిసి ప్రచారంలో పాల్గొన్న బి.టి నాయుడు, తిక్కారెడ్డి**


**కర్నూలు, మే 03 (పీపుల్స్ మోటివేషన్):-**

కర్నూలు ప్రజల ఆశీర్వాదంతో గెలిచి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టి.జి భరత్ అన్నారు. నగరంలోని ఎన్.ఆర్ పేటలో ఆయన టి.జి భరత్ భరోసా యాత్ర కార్యక్రమం చేపట్టారు. ఈ యాత్రలో ఎమ్మెల్సీ బి.టి నాయుడు, జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి పాల్గొన్నారు. టి.జి భరత్‌తో కలిసి ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీని గెలిపించాలని నాయకులు కోరారు. అనంతరం టి.జి భరత్ మాట్లాడుతూ వైసీపీ అరాచక పాలన చూసిన ప్రజలు తమను ఆశీర్వదించేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. ఐదేళ్ల పాటు నరకం చూసిన ప్రజలు తెలుగుదేశం పార్టీ విజయాన్ని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు చెప్పారు. ఒక్క అవకాశం అని అధికారంలోకి వచ్చిన వైసీపీ మళ్లీ అధికారం అడగటానికి వీళ్లేకుండా అరాచక పాలన సాగించిందని మండిపడ్డారు. నగరంలోని ఏ వార్డుకు వెళ్లినా తనకు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోందన్నారు. తమ పార్టీ మేనిఫెస్టో వల్ల ప్రజల జీవితాలు బ్రహ్మాండంగా బాగుపడతాయని చెప్పారు. దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ప్రజల కోసం సంక్షేమ పథకాలు అమలుచేయబోతున్నట్లు తెలిపారు. రానున్న ఎన్నికల్లో కూటమి భారీ విజయం సాధించబోతుందన్నారు. కర్నూలు ప్రజల మద్దతుతో తాను గెలిచి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జి విక్రమ్ సింగ్, లీగల్ సెల్ నాయకులు దాశెట్టి శ్రీనివాసులు, కౌశిక్, నాగేంద్ర సింగ్, శంకర్ సింగ్, అనురాధ, చంద్రశేఖర్, సాయి, విజయ్, చంద్రకాంత్, లక్ష్మన్న, అన్వర్, ప్రవీణ్, వినోద్, సునీల్, నవీన్, తిరుమల్ నాయుడు, బషీరున్, మణి ప్రకాష్, భాస్కర్, పుల్లయ్య నాయుడు, సాయత్ బీ, వెంకటేశ్వర్లు, మద్దిలేటి, భవానీ శంకర్, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## వైసీపీ ప్రభుత్వాన్ని ఓడించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు : గౌరు చరితా రెడ్డి

**పాణ్యం, మే 03 (పీపుల్స్ మోటివేషన్):-**

ఎన్నికల ప్రచారంలో భాగంగా పాణ్యం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గౌరు చరిత రెడ్డి శుక్రవారం తొగిర్చేడు, సుగాలి మెట్ట తండాలో పర్యటించారు. ఆమె మాట్లాడుతూ జగన్ మేనిఫెస్టో 420 మేనిఫెస్టో అని అందులో ఏ పథకం అమలు కాదని విమర్శించారు. సిపిఎస్ రద్దు, మద్యపాన నిషేధం, జాబ్ క్యాలెండర్ వంటి హామీలను వైసిపి ప్రభుత్వం తుంగలో తొక్కిందన్నారు. రానున్న ఎన్నికల్లో వైసీపీని ఓడించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జయరామిరెడ్డి, తొగిర్చేడు గ్రామ నాయకుడు రామిరెడ్డి, సుగాలి మెట్ట తండా నాయకుడు తిరుపాలు, మండల నాయకుడు ఆలమూరు గోవింద్ రెడ్డి, నేరవాడ అమర సింహారెడ్డి, కొనిదేడు రాంపుల్లారెడ్డి, బలపనూరు సునీల్ రెడ్డి, మైనార్టీ నాయకుడు, టిడిపి బిజెపి జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిన ఘనత జగన్‌దే

**కర్నూలు, మే 03 (పీపుల్స్ మోటివేషన్):-**

కర్నూలు మండలం గొందిపర్ల గ్రామపంచాయతీ పరిధిలోని ఇందిరమ్మ కాలనీలో కోడుమూరు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అది మూలపు సతీష్ శుక్రవారం గడపగడపకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సతీష్ మాట్లాడుతూ జగన్ మాట ఇచ్చాడంటే తప్పక నెరవేరుస్తాడని గతంలో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిన ఘనత జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని ఆయన తెలిపారు. అలాగే తాజాగా విడుదల చేసిన మేనిఫెస్టో కూడా రాష్ట్రానికి వచ్చే ఆదాయం ఎంత ఉద్యోగులకు చెల్లించవలసిన జీతభత్యాలు ఎంత, సంక్షేమ బడ్జెట్ కు అయ్యే ఖర్చు ఎంత , అనేది దృష్టిలో పెట్టుకొని చేయగలిగింది మాత్రమే చెప్పాడని తప్పక పథకాలన్నీ నెరవేర్చుతాడని తప్పక పేదవారికి లబ్ధి చేకూర్చుతాడని ఆయన అన్నారు. చంద్రబాబు లాగా మాయ మాటలు చెప్పి అడ్డగోలు దొంగ హామీలు ఇచ్చి, గతంలో మోసం చేసినట్లు మళ్లీ చేయాలని చూస్తున్నాడని, కావున చంద్రబాబుకు ఆయన కూటమి అభ్యర్థులకు డిపాజిట్లు కూడా రాకుండా మే 13న జరిగే ఎన్నికల్లో తగిన విధంగా బుద్ధి చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు.



## పెబ్బేరు సీనియర్ పాత్రికేయులను సన్మానించిన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బాలవర్ధన్



**పెబ్బేరు, మే 03 (పీపుల్స్ మోటివేషన్):-**

ప్రపంచ పత్రిక స్వేచ్ఛ దినోత్సవ సందర్భంగా పెబ్బేరు మున్సిపల్ పట్టణంలో ప్రెస్ క్లబ్ కార్యాలయంలో శుక్రవారం 3 మే, రోజున పత్రికా మిత్రులు కలిసి చర్చించుకోవడం,ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకోవడం అదేవిధంగా సీనియర్ పాత్రికేయులైన బి. రమేష్,ఎన్నో శ్రీనివాసులు, జి రమేష్ లను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పత్రిక మిత్రులు, విజయ్, అతిక్ భాష, రాజేంద్రప్రసాద్,గోపాల్, కిరణ్ కుమార్ గౌడ్, మోహన్, అశోక్, రామకృష్ణ,ఉమా శంకర్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## అక్రమ కలెక్షన్లు తొలగించాలని గ్రామ సెక్రెటరీ నందకిషోర్ కి వినతిపత్రం



**శ్రీరంగాపూర్ /వనపర్తి, మే 03 (పీపుల్స్ మోటివేషన్):-**

శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని నీటి సమస్యపై అక్రమ కనెక్షన్లు తొలగించాలని మరియు నీటిపై వ్యాపారం చేసే వారిపై చర్యలు తీసుకోవాలని మరియు ప్రజలకు నీటి సమస్య ఏర్పడకుండా తగిన చర్యలు తీసుకోవాలని గ్రామపంచాయతీ వాటర్ ట్యాంకర్ ని లోడింగ్ అన్లోడింగ్ రికార్డును ఏర్పాటు చేయాలని ప్రజలకు నీటి సమస్య ఏర్పడకుండా తగిన చర్యలు తీసుకోవాలని గ్రామ పంచాయతీ సెక్రటరీ శ్రీరంగాపూర్ బిఆర్ఎస్ పార్టీ తరపు నుండి గ్రామ సెక్రెటరీ నంద కిషోర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగినది, శ్రీరంగాపూర్ గ్రామ ప్రజలకు గ్రామ సమస్యలపై ఎట్టి విషయమైనా ప్రశ్నించడానికి ఏ సమస్యనైనా సరే మీ ముందు మేముంటామని గ్రామ ప్రజలకు హామీ ఇవ్వడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో శ్రీరంగాపూర్ బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెబ్బేరు,వినాయక నగర్‌లో గడ్డివాము దగ్ధం



**పెబ్బేరు, మే 03 (పీపుల్స్ మోటివేషన్):-**

పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలో4వ వార్డ్ వినాయక నగర్ లో సంత బజారు, నీలా ట్యాంకు సమీపంలో , శుక్రవారంకొండ్రాపల్లె సూరి అనే రైతు గడ్డివాము శుక్రవారం ప్రమాదవశాత్తు కాలిపోయింది. దాని విలువ దాదాపు రెండు లక్షల పైనే ఉండవచ్చని సమాచారం. అంతేకాకుండ 2 గంటల నుండి సాయంత్రం వరకు గడ్డివాము కాలుతూనే ఉంది గడ్డివాములో కదిల్చుకుంటూ జెసిపి తో ఆర్పడం, ఫైర్ ఇంజన్లు వచ్చేవరకు మున్సిపాలిటీ ట్యాంకులతో మొదలుపెట్టారు.

## శ్రీరంగాపూర్ మండలంలో వ్యక్తి ఆత్మహత్య

**శ్రీరంగాపూర్ /వనపర్తి, మే 03 (పీపుల్స్ మోటివేషన్):-**



మండల కేంద్రానికి చెందిన కుమ్మరి నాగన్న పెద్ద అల్లుడైన గుణగంటి తిరుమలేష్ (42) మండలంలోని కంబాళాపూర్ శివారులో చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. గత కొంతకాలంగా భార్యతో గొడవల కారణంగా ఒక సంవత్సర కాలంగా వేరుగా ఉంటూ మద్యం కి బానిసై జీవితం మీద విరక్తి చెంది ఉరేసుకొని చనిపోయినట్లు, మృతుడిది గోపాలపేట మండలం ఏదుట్ల గ్రామం కాగా మృతుడి ఇద్దరు అబ్బాయిలు ఉన్నట్లు కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి బాడీని వనపర్తి ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

## శ్రీ రంగాపూర్ మండల కేంద్రానికి తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డా. జిల్లేల చిన్నారెడ్డి రాక

**శ్రీరంగాపూర్/ వనపర్తి ,మే 03 (పీపుల్స్ మోటివేషన్):-**



శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని శ్రీ శ్రీ శ్రీ రంగనాయక స్వామి దర్శనం చేసుకున్న అనంతరం డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి మండల కేంద్రంలో పర్యటిస్తూ కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తారు. శ్రీ రంగాపూర్ జెడ్పిటిసి జిల్లా అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ యాదవ్ శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బి రాములు యాదవ్ పాల్గొని అనంతరం మండల పరిధిలోని అన్ని గ్రామాలలో పర్యటిస్తారు మొదట శ్రీరంగాపూర్ టౌన్ రెండు నాగసానిపల్లి మూడు వెంకటాపూర్ నాలుగు జానంపేట ఐదు షేర్ పల్లి ఆరు కంబాలపురం%ఽ% కంబాలాపూర్ తాండ, ఏడు నగరాల మూడు సెంటర్లు ఎనిమిది తాటిపాముల పర్యటించి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు సమావేశంలో పాల్గొని మాట్లాడుతారు.

## కోట్ల కుటుంబం మాట ఇస్తే దానిపై నిలబడుతుంది

- పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తా
- ప్రకాష్ రెడ్డి మాట తప్పడు కాబట్టే.. ఈ స్థితిలో ఉన్నాడు
- వైసీపీ నుంచి టీడీపీలోకి భారీగా చేరికలు



**ప్యాపిలి, మే 03 (పీపుల్స్ మోటివేషన్):-**

ప్యాపిలి మండలం కలచట్ల గ్రామం నుండి ఎర్రగుంట్ల పల్లె బత్తుల రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో 25 కుటుంబాలు అలాగే ఇద్దరు వాలంటీర్లు డోన్ టిడిపి కార్యాలయం నందు కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి ఆధ్వర్యంలో 25 కుటుంబాలు వైయస్సార్ సిపి నుండి టిడిపి లోకి అందరికీ కండువాలు వేసి టీడీపీలోకి ఆహ్వానించడం జరిగినది.కుటుంబం ఏదైనా మాట ఇచ్చే ముందు. ఆలోచిస్తుంది కానీ.. మాట ఇచ్చాక వెనకడుగు వేసే ప్రసక్తే లేదని డోన్ టిడిపి నియోజకవర్గ టిడిపి అభ్యర్థి కోట్ల జయ సూర్యప్రకాశ్ రెడ్డి అన్నారు. డోన్ నియోజకవర్గంలో వైసీపీ నుంచి టీడీపీలోకి వలసలు కొనసాగుతున్నాయి.డోన్ క్యాంప్ కార్యాలయంలో కోట్లసమక్షంలో, 25కుటుంబాల వారు వైసీపీ నుంచి టీడీపీలో చేరారు. ప్యాపిలి మండలం కలచట్ల పంచాయతీనుంచి బత్తుల రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. అలాగే ఎస్ రంగాపురం నుండి త్వరలో మరో 20 కుటుంబాలు చేరడానికి సిద్ధంగా ఉన్నారన్నారు ఈ సందర్భంగా కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ వైసీపీలో తగిన న్యాయం జరగలేదనే అందరూతెలుగుదేశం పార్టీలో చేరుతున్నారన్నారు. వారి కుటుంబ సభ్యులకు అనుచరులకు ప్రభుత్వం నుంచి రావాల్సిన పథకాలు కానీ, గ్రామాల్లో చేయాల్సిన పనులు కానీ బుగ్గన చేయలేకపోయారన్నారు. కానీ మేము అధికారంలోకి వచ్చాక వాటిని చేసి చూపి స్తామన్నారు.నమ్మిన వారిని కూడా బుగ్గన మోసం చేశారు కాబట్టే.. ఈరోజు ఓటమి అంచుల్లో ఉన్నారని అన్నారు... ఈ కార్యక్రమంలోతలారి పెద్ద ఆంజనేయులు, తలారి చిన్న ఆంజనేయులు, ఆర్కిచెర్ల చిన్న సంజీవులు, పగడాల విశ్వనాథ్ యాదవ్, జగదీష్, రుకల బ్రదర్, వాలింటర్స్ రంగస్వామి, చిరంజీవి, రామాంజనేయులు, గుడిసె వెంకటేష్, పరదేశి రమేష్, కాటినేని నాగరాజు, మాల రామదాసు, మాల కంబగిరి, పగడాలరామమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## రోహిత్ వేముల ఆత్మహత్య కేసు


- విచారణను ముగించిన హైకోర్టు

**హైదరాబాద్, మే3(పీపుల్స్ మోటివేషన్):**

సెంట్రల్ వర్సిటీ విద్యార్థి రోహిత్ వేముల ఆత్మహత్య కేసు విచారణను తెలంగాణ హైకోర్టు ముగించింది. దీనిపై హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ (హెచ్‌సీయూ) విద్యార్థులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. అందుకు నిరసనగా శుక్రవారం యూనివర్శిటీ వద్ద వారు ఆందోళనకు దిగారు. ఈ ఆందోళనలో పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. దీంతో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పోలీసులు వెంటనే అప్రత్తమై.. యూనివర్శిటీ వద్దకు చేరుకున్నారు. అలాగే అదనపు బలగాలను సైతం అక్కడ మోహరించారు. హెచ్‌సీయూ మాజీ వీసీ పి.అప్పారావు పిటిషన్‌పై హైకోర్టు విచారణను ముగించింది. రోహిత్ వేముల ఆత్మహత్య చేసుకున్నారు. 2016లో ఎఫ్‌ఐఆర్‌ను కొట్టేయాలంటూ హెచ్‌సీయూ మాజీ వీసీ అప్పారావు.. హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అయితే రోహిత్ వేముల ఆత్మహత్యతో నాటి వీసీ అప్పారావుకు సంబంధం లేదని గచ్చిబౌలి పోలీసులు స్పష్టం చేశారు. అలాగే రోహిత్ ఆత్మహత్యతో బీజేపీ నేతలు.. బండారు దత్తాత్రేయ, రాంచందర్‌రావు, స్మృతి ఇరానీకి సైతం సంబంధం లేదని పోలీసులు పేర్కొన్నారు. అయితే కులానికి సంబంధించిన సర్టిఫికెట్ విషయంలోనే రోహిత్ వేముల ఆత్మహత్య చేసుకున్నాడని పోలీసులు తమ దర్యాప్తులో తేలిందని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో గచ్చిబౌలి పోలీసుల తుది నివేదిక ఆధారంగా తెలంగాణ హైకోర్టు వేముల ఆత్మహత్య కేసు విచారణను ముగించింది.

# భారీగా స్వాగతం పలికిన టిడిపి, బీజేపీ, జనసేన శ్రేణులు









- ప్రచారాల్లో భాగంగా ప్రతి ఇంటికి తెలుగుదేశం పేరుతో డోర్ టూ డోర్ ప్రచారం

**కర్నూలు, మే 03 (పీపుల్స్ మోటివేషన్):-**

కర్నూలు జిల్లా గూడూరు మండలంలోని మునగాల, మల్లాపురం గ్రామాల్లో కోడుమూరు టీడీపీ సీనియర్ నాయకుడు విష్ణువర్ధన్ రెడ్డితో కలిసి కర్నూలు పార్లమెంట్ టిడిపి అభ్యర్థి బస్తిపాటి నాగరాజు, కోడుమూరు అసెంబ్లీ టీడీపీ అభ్యర్థి బొగ్గుల దస్తగిరిలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు...గ్రామాలకు వచ్చిన నాయకులకు టీడీపీ, బీజేపీ, జనసేన శ్రేణులు భారీ స్వాగతం పలికారు... ప్రచారాల్లో భాగంగా ప్రతి ఇంటికి తెలుగుదేశం పేరుతో డోర్ టూ డోర్ వెళ్లి కూటమి మ్యానిఫెస్టోలోని పథకాల గురించి ఎం.పీ, ఎం.ఎల్.ఏ అభ్యర్థులు వివరించారు.. ఈ సందర్భంగా ఎం.పీ అభ్యర్థి నాగరాజు మాట్లాడుతూ రాష్ట్రాన్ని పాలించడంలో విఫలం చెందిన జగన్.. తన నియంత పాలనతో ఐదేళ్ల పాటు ప్రజలను కష్టాలపాలు చేసాడని మండిపడ్డారు.. సొంత కుటుంబ సభ్యులే జగన్ కి వెయ్యొద్దని చెబుతున్నారంటే ఆయన ఎలాంటోడో అందరూ ఆలోచించాలన్నారు.. వైసీపీ రాక్షస పాలనతో విసుగు చెందిన ప్రజలు ఆ పార్టీకి ఇవే చివరి ఎన్నికలు అయ్యేలా చేయడానికి సిద్ధంగా ఉన్నారన్నారు..ఇక చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే పేద ప్రజల బ్రతుకుల్లో వెలుగు వస్తుందన్న నాగరాజు.. రాష్ట్రంలో ఎన్.డి.ఏ కూటమి అధికారంలోకి వస్తుందని , చంద్రబాబు సీ.ఎం అవుతారని స్పష్టం చేశారు... ఈ కార్యక్రమంలో గూడూరు మండల టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాలం చెల్లిన "పంకా" ఇక డస్ట్ బిన్లోకే !!





- ఆశీర్వదించండి అండగా ఉంటాం
- మరిన్ని పరిశ్రమలు తెస్తాం.. ఉద్యోగాలు కల్పిస్తాం..
- గ్రామ గ్రామాన గజమాల, పూలవర్షం తో కెయి, కోట్ల కు ఘన స్వాగతం..

**ప్యాపిలి, మే 03 (పీపుల్స్ మోటివేషన్) :**

ప్యాపిలి మండలం లోని గోపాల్ నగరం,జలదుర్గం గ్రామాల్లో తెలుగు దేశం పార్టీ ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డోన్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ కేఈ ప్రభాకర్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారం లోకి రాగానే ప్రవేశ పెట్టె సూపర్ సిక్స్ పథకాలు గురించి వివరించారు. అనంతరం కోట్ల మాట్లాడుతూ ఈ 5 సంవత్సరాల్లో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మూడింతల నిత్యావసర ధరలను పెంచి పేదల నడ్డి విరి చారన్నారు. ఒక ప్రక్క కరెంట్ ఛార్జీలు, నిత్యావసర వస్తువుల ధరలు, మరో పక్క ఆర్టీసి చార్జీలను విపరీతంగా పెంచేశారన్నారు. ఇసుక, ఎర్రమట్టి దొరుకుతుందా అంటే ఆయా గ్రామాల్లో ప్రజలు లేదు లేదు అంటూ ఈ ప్రభుత్వానికి కాలం చెల్లిందని వాపోయారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దుర్మార్గ పాలనపై అన్నివర్గాల వారిలో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందని ఈ ప్రభుత్వ అసమర్థ విధానాల కారణంగా రాష్ట్రం పాతికేళ్లు వెనక్కెళ్ళిందని వాపోయారు. ఈ 5 ఏళ్లలో కొత్త పరిశ్రమలను తీసుకురావడంలో వైసీపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆవేదన వ్యక్తంచేశారు. విదేశాల నుండి పెట్టుబడి దారులు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలన్నా జగన్ వింత వైఖరి వల్ల భయభ్రాంతులకు గురవుతున్నారన్నారు. మన ప్రాంతంలో కీయా పరిశ్రమ రాకతో వేలాది మంది నిరుద్యోగుల్లో ఆశలు చిగురించేలా చేసిన ఘనత ఒక్క చంద్రబాబుదే అన్నారు . కియా అనుబంధ సంస్థలను పక్క రాష్ట్రలకు పంపించిన ఘనత వైసిపి ప్రభుత్వం ,జగన్ మోహన్ రెడ్డిదని ఎద్దేవ చేశారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అభివృద్ధి, యువతకు పరిశ్రమలు నుండి ఉద్యోగాలు కల్పిస్తామని ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఈ నాగరాజు, రామాంజి, గోపాల్ నగరం రామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బకు వ్యక్తి మృతి

**యాదాద్రి భువనగిరి, మే3(పీపుల్స్ మోటివేషన్):**

రాష్ట్ర వ్యాప్తంగా ఎండలు మండిపోతున్నాయి. భానుడి భగభగకు ప్రజలు విలవిలలాడిపోతున్నారు. మండుటెండలకు ఉక్కపోత కూడా తీవ్రమైంది. దీంతో జనాలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఎండ దెబ్బకు పలువురు మృత్యువాత పడుతున్నారు. తాజాగా యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం అనంతారం గ్రామానికి చెందిన నర్సిరెడ్డి(63) అనే వ్యక్తి వడదెబ్బతో మృతి చెందాడు. భువనగిరి పట్టణంలో బైక్ పై వెళ్తుండగా ఎండ దాటికి తట్టుకోలేక కుప్పకూలిన నర్సిరెడ్డిని స్థానికులు దవాఖానకు తరలించారు. అప్పటికే నర్సిరెడ్డి చనిపోయినట్లు వైద్యులు ధృవీకరించారు. పూర్తి వివవరాలు తెలియాల్సి ఉంది.

తెలుగు దినపత్రిక
# పీపుల్స్ మోటివేషన్
People's Motivation
శనివారం । మే । 04 । 2024



# పదేళ్లుగా మోడీ చేసిందేమీ లేదు

- విభజన హామీలు తుంగలో తొక్కారు
- బయ్యారం ఉక్కు, కోచ్ ఫ్యాక్టరీ తరలింపు
- బిజెపి ఎజెండాలో రాజ్యాంగం రద్దు..రిజర్వేషన్ల రద్దు
- కులగణన చేపట్టకుండా చేయడంలో ఆంతర్యమిదే
- 400 సీట్ల వెనక భారీ కుట్ర దాగివుంది
- లక్షల కోట్ల నిధులు గుజరాత్‌కు తరలింపు
- రిజర్వేసన్లు ఉండాలంటే కాంగ్రెస్ గెలవాలి
- ధర్మపురి సభలో సిఎం రేవంత్ రెడ్డి పిలుపు

**ధర్మపురి, మే3(పీపుల్స్ మోటివేషన్):**

పదేళ్లుగా మోడీ తెలంగాణకు చేసిందేమీ లేదని..రేపు మరేదో చేస్తారన్న ఆశా లేదని ప్రధాని మోదీపై సీఎం రేవంత్ రెడ్డి విమర్శలు గుప్పించారు. రాజ్యాంగాన్ని మార్చడం, రిజర్వేషన్లను రద్దచేయడమే లక్ష్యంగా బిజెపి పనిచేస్తోందని అన్నారు. అందుకే కులగణన, జనాభా లెక్కల సేకరణ గత పదేళ్లుగా చేపట్టలేదని రేవంత్ రెడ్డి అన్నారు. బిజెపి ఎజెండా మేరకు ముందుకు సాగుతోందని సిఎం విమర్శలు చేశారు. ధర్మపురిలో జరిగిన జనజాతర సభలో సిఎం మాట్లాడారు. పెద్దపల్లి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణకు మద్దతుగా ధర్మపురిలో నిర్వహించిన జనజాతర సభలో సీఎం ప్రసంగించారు. మోదీ వాట్సప్ యూనివర్సిటీని నడుపుతున్నారని విమర్శించారు. కిషన్ రెడ్డి మంత్రిగా ఉండి తెలంగాణకు ఏం తెచ్చారని ప్రశ్నించారు. బయ్యారం ఉక్కు, వరంగల్ రైల్వే కోచ్ ఏం చేశారని నిలదీశారు. అబద్దాల పోటి పెడితే బీజేపీ నేతలతో ఎవ్వరూ పోటీ పడలేరని విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ నేతలు అబద్దాలు చెప్పడంలో పీహెడీ చేశారని ఆరోపించారు. తెలంగాణకు ఏం చేయని బీజేపీ లక్షల కోట్ల నిధులు గుజరాత్ కు తీసుకెళ్లారని ఆరోపించారు. పదేళ్లు ప్రధానిగా ఉన్న నరేంద్ర మోదీ మూడోసారి అధికారంలోకి రావాలని 400 సీట్లు కావాలని అడుగుతున్నారని చెప్పారు. ఆ 400 సీట్లు రాజ్యాంగాన్ని మార్చడం కోసమే అడుగుతున్నారని ఆరోపించారు. రిజర్వేషన్లు రద్దు చేయాలని బీజేపీ చూస్తుందని అందుకే 8 రాష్ట్రాల ప్రభుత్వాలను పడగొట్టారని తెలిపారు. 2021లో ఎందుకు జనాభా లెక్కలు చేయలేదని ప్రశ్నించారు. రిజర్వేషన్లు రద్దు చేసే అధికారం మీకు ఎవరిచ్చారని నిలదీశారు. గాంధీ కుటుంబానికి పదవులపై వ్యామోహం లేదని చెప్పారు. రాహుల్ గాంధీ ప్రధాని అయితే కానీ రిజర్వేషన్లు ఉండవని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు పెంచడమే కాకుండా బలహీనవర్గాల కులగణన కాంగ్రెస్ చేస్తుందని చెప్పారు. రిజర్వేషన్లే ప్రధాన అంశంగా లోక్‌సభ ఎన్నికలు జరుగుతున్నాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. నేతకాని కార్పొరేషన్, సింగరేణి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. లోక్‌సభ ఎన్నికల్లో భారాసకు ఓటు అడిగే నైతిక హక్కు లేదన్నారు. పోటీ చేసే అభ్యర్థి లేక .. ధర్మపురి ప్రజలు తిరస్కరించిన కొప్పుల ఈశ్వర్‌నే మళ్లీ ఎంపీ అభ్యర్థిగా భారాస నిలబెట్టిందని ఆక్షేపించారు. భాజపా నేతలు నోరు తెరిస్తే అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు. మోదీ వాట్సాప్ వర్సిటీలో అన్నీ అబద్ధాలే ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. పదేళ్లు దేశ ప్రధానిగా ఉన్న మోదీ, ఐదేళ్లు కేంద్రమంత్రిగా ఉన్న కిషన్‌రెడ్డి రాష్ట్రానికి ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. విభజనచట్టంలో సోనియాగాంధీ ఇచ్చిన బయ్యారం ఉక్కు కర్మాగారాన్ని కాలగర్భంలో కలిపేశారన్నారు. కాజీపేటకు ఇచ్చిన రైల్వే కోచ్ ఫ్యాక్టరీని లాతూర్‌కు తరలించుకుపోయారని ఆరోపించారు. నాలుగువేల మెగావాట్ల సామర్థ్యంలో ఎన్‌టీపీసీ విద్యుత్ ఉత్పత్తి సంస్థను నిర్మించాల్సింది. పదేళ్లలో 1600 మెగావాట్లతో నిర్మించారు. రంగారెడ్డి జిల్లాకు ఐటీఐఆర్ కారిడార్‌ను సోనియాగాంధీ ఇస్తే దానిని రద్దు చేశారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా గుర్తించకుండా మొండి చేయి చూపించారు. గిరిజన యూనివర్సిటీ, ఐఐటీ, ఐఐఎం ఇలా చెప్పుకొంటూ పోతే పెద్ద జాబితానే ఉంది. గుజరాత్‌కు మాత్రం బుల్లెట్ రైలు, సబర్మతి రివర్ ఫ్రంట్ తీసుకెళ్లారు. రూ.లక్ష కోట్ల నిధులు తరలించుకు పోయారు. గుజరాత్‌లో ఉన్నవారేనా? తెలంగాణలోఉన్న వాళ్లు మనుషులు కాదా? ఈ రాష్ట్రంపై భాజపా నేతలు సవతితల్లి ప్రేమ చూపిస్తున్నారని మండిపడ్డారు. కులగణన చేపట్టి.. ఎస్సీ, ఎస్టీ, బీసీ



రిజర్వేషన్లు పెంచాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయం తీసుకుంది. రాజ్యాంగాన్ని మార్చి రిజర్వేషన్లు రద్దు చేయాలని భాజపా కుట్ర చేస్తోంది. 400 సీట్లు గెలిస్తే లోక్‌సభలో మూడో వంతు మెజార్టీతో రిజర్వేషన్లు రద్దు చేస్తారు. రిజర్వేషన్ల రద్దుకు దేశంలోని 50శాతం రాష్ట్రాలు ఆమోదించాలి. అందుకే 8 రాష్ట్రాల్లో ప్రతిపక్ష పార్టీ ప్రభుత్వాలను పడగొట్టి భాజపా ప్రభుత్వాలను ఏర్పాటు చేసుకున్నారు. భాజపాకు ఓటు వేస్తే రిజర్వేషన్ల రద్దుకు ఉపయోగపడుతుంది. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే రిజర్వేషన్లు పెంచేందుకు దోహదపడుతుంది‘ అని రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా కెసిఆర్ పైనా విమర్శలు గుప్పించారు. తెలంగాణ సంపదను దోచుకున్నారని అన్నారు. ఆయన, ఈయన కలిసి తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కులగొట్టాలని చూస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో పదేండ్లు కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణకు బీజేపీ గాడిద గుడ్డు ఇచ్చిందని విమర్శించారు. పాలకుర్తి లిఫ్ట్, రామగుండంలో 800 యూనిట్ల పవర్ జనరేషన్, నేతకాని కార్మికులకు కార్పోరేషన్, మంచిర్యాలలో మల్టీస్పెషలిటీ ఆస్పత్రి ఏర్పాటు చేస్తామని తెలిపారు. వంశీని రెండు లక్షల ఓట్ల మెజారిటీతో గెలిపించండని కోరారు. కార్మికుల కోసం కాకా ఎంతో చేశారని అన్నారు. స్పీకర్ పదవికే శ్రీపాదరావు వన్నె తెచ్చారని గుర్తు చేశారు. విలువలతో కూడుకున్న రాజకీయం చేశారని తెలిపారు. కొప్పుల ఈశ్వర్ కు ఓటు అడిగే నైతక హక్కు లేదని ఆరోపించారు.

# రాహుల్ నామినషన్‌కు హాజరైన రేవంత్





**లక్నో, మే3(పీపుల్స్ మోటివేషన్):**

సిఎం రేవంత్‌రెడ్డి రాయ్‌బరేలీకి వెళ్లారు. శుక్రవారం రాహుల్ గాంధీ ఉత్తర్‌ప్రదేశ్‌లోని రాయ్‌బరేలీ లోక్‌సభ నియోజకవర్గ స్థానానికి నామినేషన్ దాఖలు చేశారు. అందులో భాగంగా సిఎం రేవంత్‌రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. బేగంపేట విమానాశ్రయం నుంచి ప్రత్యేక విమానంలో ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో కలిసి ముఖ్యమంత్రి రాయ్‌బరేలీకి వెళ్లారు. సోనియాగాంధీ ఇటీవల రాజ్యసభ ఎంపిగా ఎంపికవ్వగా ఆమె పోటీ చేసే స్థానం రాయ్ బరేలీ నుంచి రాహుల్ గాంధీ బరిలో నిలుస్తున్నారు. అమేథీ నుంచి కిషోర్‌లాల్ శర్మను కాంగ్రెస్ బరిలో నిలిపింది.

# స్కాముల్లో యూపిఎను మించిన మమతా బెనర్జీ

- రికార్డు సృష్టించిందని విమర్శించిన ప్రధాని మోడీ

**కొల్‌కతా, మే3(పీపుల్స్ మోటివేషన్):**

పశ్చిమ బెంగాల్‌లో మమత బెనర్జీ ప్రభుత్వం స్కామ్‌ల్లో రికార్డు సృష్టించిందని ప్రధాని నరేంద్ర మోదీ విమర్శించారు. ఈ ప్రభుత్వంలో వివిధ రంగాల్లో స్కామ్‌లు జరిగాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. పొంజి స్కామ్, బొగ్గు అక్రమ రవాణా స్కామ్, రేషన్ పంపిణీ స్కామ్, ఉద్యోగ నియామకాల స్కామ్‌లు ఈ ప్రభుత్వ హయాంలో చోటు చేసుకున్నాయని ఆయన వివరించారు. 2004 నుంచి 2014 వరకు యూపీఏ ప్రభుత్వ హయాంలో 2జీ స్పెక్ట్రమ్ స్కామ్, కామన్వెల్త్ గేమ్స్ స్కామ్, చివరకు రక్షణ రంగంలో సైతం స్కామ్ జరిగిందని గుర్తు చేశారు. నాటి యూపీఏ ప్రభుత్వ బాటలోనే ఈ మమతా బెనర్జి పయనిస్తుందని ఆరోపించారు. ఇక తృణమూల్ కాంగ్రెస్ పార్టీ నేతల నివాసాలపై కేంద్ర ప్రభుత్వ దర్యాప్తు సంస్థలు జరిపిన దాడుల్లో కోట్లాది రూపాయిల నగదు పట్టుబడిన విషయాన్ని ఈ సందర్భంగా మోదీ గుర్తు చేశారు. అయితే ఈ స్కామ్‌లపై విచారణ జరపాలని కోల్‌కతా హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిందని తెలిపారు. అయితే అధికార తృణమూల్ కాంగ్రెస్ పార్టీ నేతలు మాత్రం.. కేంద్రం దర్యాప్తు సంస్థ అధికారులపై ఆరోపణలు గుప్పిస్తున్నారని మండిపడ్డారు. ఈ ఎన్నికల్లో బీజేపీకి అత్యధిక స్థానాల్లో గెలిపించాలని ప్రజలకు ఈ సందర్భంగా మోదీ విజ్ఞప్తి చేశారు. అయితే ఇండియా కుటమిలోని పార్టీల్లోని నేతలకు దూర దృష్టి లేదని విమర్శించారు. మూడు దశాబ్దాల్లో గత ప్రభుత్వాలు కొత్త విద్య విధానాన్నే ప్రవేశ పెట్టలేదని చెప్పారు. కానీ తమ 10 ఏళ్ల పాలనలో దేశంలో అధునిక విద్యా విధానాన్ని ప్రవేశపెట్టామని ప్రధాని మోదీ గుర్తు చేశారు. శుక్రవారం బిర్భం జిల్లాలోని అమోద్ పూర్‌లో బీజేపీ లోక్‌సభ అభ్యర్థులు దేబంత్ భట్టాచార్య, ప్రియా షాకు మద్దతుగా మోదీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

# పెన్షన్‌దారులకు ఇన్ని వెతలా

- వారు ఇబ్బంది పడకుండా పంపిణీ చేయలేరా
- ఎపి సిఎస్‌కు చంద్రబాబు లేఖ

**అమరావతి, మే3(పీపుల్స్ మోటివేషన్):**

పెన్షనర్లను ఇబ్బంది పెట్టేలా నిర్ణయాలు దారుణం అంటూ..ఏపీలో పెన్షన్ దారులు పడుతున్న ఇబ్బందులపై టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు సీఎస్ జవహర్ రెడ్డికి లేఖ రాసారు. పెన్షన్ దారుల ఇబ్బందుల గురించి లేఖలో ప్రస్తావించారు. పెన్షన్ కోసం లబ్దిదారులు బ్యాంకుల వద్ద పడిగాపులు కాస్తుండటంతో దీనిపై చంద్రబాబు స్పందించారు. పేదల ప్రాణాలతో రాజకీయం చేయడం ఏంటని సీఎస్ ను ప్రశ్నించారు. ఎన్నికలకు ముందు పెన్షన్ దారులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. ఒక రాజకీయ పార్టీకి కొమ్ము కాసేలా నిర్ణయాలు తీసుకోవడం అత్యంత దుర్మార్గమని మండిపడ్డారు. ఈ నెల కూడా పెన్షన్ దారులను ఎండలో తిరిగేలా చేసి, ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. పెన్షన్ డబ్బులు బ్యాంకుల్లో జమ చేయడం వల్ల వృద్ధులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మండు టెండల్లో లబ్దిదారులు రోడ్లపై తిరగాల్సి వస్తుందని తెలిపారు. గత నెలలో ఎండలో సచివాలయాల చుట్టూ తిప్పారని.. ఇప్పుడు మళ్లీ బ్యాంకుల చుట్టూ తిప్పుతూ వేధిస్తున్నారని లేఖలో ఆరోపించారు. ÷-రభుత్వ అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని, పింఛన్ దారులకు ఇబ్బందులు కలిగేలా నిర్ణయాలు తీసుకోవడం దారుణమన్నారు. మండుటెండల్లో పెన్షన్ దారులను బ్యాంకులు చుట్టూ తిప్పుతూ నరకయాతన చూపిస్తున్నారని చంద్రబాబు విమర్శించారు. పేదల ప్రాణాలతో రాజకీయం చేయొద్దని సూచించారు. పింఛన్ పేరుతో మారణ హోమాన్ని సృష్టిస్తున్నారని, ఏ1గా జగన్, ఏ2గా సీఎస్ అని చంద్రబాబు ఆరోపించారు. వెంటనే పింఛన్‌దారులకు ఇంటి వద్దనే నగదు పంపిణీ చేయాలని చంద్రబాబు లేఖలో డిమాండ్ చేశారు. గత నెలలో సచివాలయాల వద్ద పెన్షన్ల కోసం లబ్దిదారులు క్యూ కట్టడంతో ఈసారి నేరుగా బ్యాంకులో నగదు జమ చేశారు. అయితే, ఎలా చేసినా ఇబ్బందులు.. క్యూలో నిలబడడం తప్పలేదని పెన్షన్ దారులు ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్కసారిగా పెన్షన్ డబ్బుల కోసం బ్యాంకులకు పోటెత్తడంతో రద్దీ నెలకొంది. ఈ క్రమంలో నగదు పంపిణీ బ్యాంకర్లకు సవాల్ గా మారగా.. క్యూలో గంటల తరబడి వేచి చూడాల్సి వచ్చిందని పెన్షన్ దారులు వాపోయారు. బ్యాంక్ సర్వీసుల గురించి అవగాహన లేని వృద్ధుల ఇబ్బందులు వర్ణణాతీతం. అలాగే, ఎక్కువ బ్యాంక్ ఖాతాలున్న వారు ఎందులో నగదు పడిందో తెలియక తలలు పట్టుకున్నారు. కొందరు అకౌంట్లు ఎక్కువ రోజులుగా వాడకంలో లేకపోవడంతో అవి డీయాక్టివేట్ అయ్యాయి. ఈ క్రమంలో వాటిని యాక్టివేట్ చేసుకోవాలని బ్యాంక్ అధికారులు సూచించగా.. దాని కోసం ఇబ్బందులు పడ్డారు. అసలే ఎండ తీవ్రతతో బ్యాంకుల చుట్టూ తిరగాల్సిన దుస్థితి ఏర్పడిందని చాలా మంది వాపోయారు. కొందరికి బ్యాంక్ ఖాతాకు ఆధార్ లింక్ లేకపోవడంతో.. కేవైసీ ఇబ్బందులు తలెత్తాయి. అయితే, పెన్షన్ దారులు ఇబ్బందులు పడకుండా ఏర్పాట్లు చేసినట్లు బ్యాంక్ అధికారులు చెబుతున్నారు.

# శంషాబాద్ సమీపంలో భారీగా ఆభరణాల పట్టివేత

**హైదరాబాద్, మే3(పీపుల్స్ మోటివేషన్):**

శంషాబాద్ విమానాశ్రయం సమీపంలో పోలీసులు భారీగా బంగారం, వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. శుక్రవారం మధ్యాహ్నం వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా ఓ కారులో 34 కిలోల బంగారం, 40కిలోల వెండి ఆభరణాలు పట్టుబడ్డాయి. సరైన పత్రాలు లేకపోవడంతో వాటిని స్వాధీనం చేసుకున్నట్టు పోలీసులు తెలిపారు. ఈ ఆభరణాలను ముంబయి నుంచి హైదరాబాద్ తీసుకొస్తున్నట్టు గుర్తించారు.

తెలుగు దినపత్రిక

పీపుల్స్ మోటివేషన్

People's Motivation

# పిఠాపురంలో వేడెక్కిన రాజకీయం

- ముద్రగడ వ్యాఖ్యలపై కూతురు అభ్యంతరం
- పేరు మార్చుకోవడానికి సిద్ధంగా ఉండాలన్న వర్మ

**కాకినాడ, మే3(పీపుల్స్ మోటివేషన్):**

సవాళ్లు ప్రతి సవాళ్లతో ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు హీటెక్కాయి. పిఠాపురం నియోజకవర్గంలో నేతల మధ్య డైలాగ్ వార్ తీవ్రస్థాయికి చేరింది. వైసీపీ అభ్యర్థి వంగా గీతకు.. కాపు ఉద్యమ నేత, మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం మద్దతు ప్రకటించిన సంగతి తెలిసిందే. వైసీపీలో చేరిన తర్వాత నోటికొచ్చి మాట్లాడుతూ.. ఆఖరికి జనసేన అధినేత, పిఠాపురం అభ్యర్థి పవన్ కల్యాణ్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు చేయడంతో.. ఆయన కూతురు క్రాంతి రంగంలోకి దిగారు. అలా మాట్లాడటం సరికాదని సూచించారు. ఆ వెంటనే పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ లైన్‌లోకి వచ్చారు. ముద్రగడ పద్మనాభంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. పిఠాపురం నుంచి పవన్ కల్యాణ్ గెలవడని ముద్రగడ పద్మనాభం ఛాలెంజ్ చేశారు. ఒకవేళ పవన్ కల్యాణ్ గెలిస్తే తన పేరు మార్చుకుంటానని ప్రకటించారు. ముద్రగడ పద్మనాభ రెడ్డిగా మార్చుకుంటానని వివరించారు. ఆ అంశంపై వర్మ స్పందిస్తూ.. ఎన్నికల వరకు ఎందుకు ఇప్పుడే సిద్ధంగా ఉండు అని ప్రతి సవాల్ విసిరారు. 'పిఠాపురంలో పవన్ కల్యాణ్ భారీ మెజార్టీతో గెలవడం పక్కా. ముద్రగడ చెబితే పట్టుమని వంద ఓట్లు కూడా పడవు. పవన్ కల్యాణ్‌ను ఓడిస్తామని పగటి కలలు కంటున్నారు. వైసీపీలో ఎదుర్కొన్న అవమానాలను ముద్రగడ మరచిపోయినట్టున్నారు. పిఠాపురంలో పవన్ గెలవడం ఖాయం.. ఇంటి పేరు మార్చుకోవడానికి ముద్రగడ సిద్ధంగా ఉండాలి. ముద్రగడ కూతురే ఆయన చేసిన వ్యాఖ్యలను ఖండించింది. జగన్ మెప్పు కోసం పవన్‌ను తిట్టి ఎంతకాలం పబ్బం గడుపుతారు అని' వర్మ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. తనపై కూతురు చేసిన వ్యాఖ్యలను ముద్రగడ ఖండించారు. కూటమి నేతలు కూతురి చేత విమర్శలు చేయించారని మండిపడ్డారు. పిఠాపురంలో కాపు ఓటు బ్యాంకు ఎక్కువగా ఉంది. పవన్ కల్యాణ్, ముద్రగడ ఇద్దరు కాపు సామాజిక వర్గానికి చెందిన వారు. తెలుగుదేశం పార్టీ తరఫున వర్మ టికెట్ ఆశించారు. పొత్తులో భాగంగా జనసేనకు టికెట్ దక్కింది. ఆ పార్టీ అధినేత పవన్ కల్యాణ్ బరిలోకి దిగారు. అందుకే పిఠాపురం అసెంబ్లీ సీటుకు ప్రాధాన్యం ఏర్పడింది.

# రిజర్వేషన్ల రద్దు వ్యవహారం పట్టని బిఆర్‌ఎస్

- బిఆర్‌ఎస్ అంటేనే బిల్లా రంగాల పార్టీ
- సిరిసిల్ల సభలో సిఎం రేవంత్ విమర్శలు

**సిరిసిల్ల, మే3(పీపుల్స్ మోటివేషన్):**

బీజేపీ రాజ్యాంగం మారుస్తామంటే బీఆర్ఎస్ ఎందుకు స్పందిస్తలేదని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. ఈ మేరకు బీఆర్ఎస్ పై విమర్శలు చేశారు. బీఆర్ఎస్ అంటేనే బిల్లారంగాల సమితి..హరీశ్, కేటీఆర్ లు బిల్లారంగాలని విమర్శించారు. ఖార్ఖానాకు పోయిన కారును తూకానికి అమ్మాల్సిందేనని కామెంట్ చేశారు. అందుకే కేసీఆర్ బస్సు యాత్ర చేస్తుండని విమర్శించారు. సిరిసిల్లలో జరిగిన కాంగ్రెస్ పార్టీ జనగర్జన సభలో సీఎం రేవంత్ రడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోదీ ప్రధాని అయ్యాక గుజరాత్ తప్ప ఏనాడు తెలంగాణను పట్టించుకోలేదని అన్నారు. పాల మూరుకు జాతీయ హోదా ఇవ్వాలని బీజేపీ ఆలోచన చేయలేదని చెప్పారు. బండి సంజయ్, వినోద్ రావులు తెలంగాణకు ఏమి తేలేదు, ఏమి చెయ్యలేదని తెలిపారు. డిసెంబర్ లో జరిగినవి సెమి ÷నైల్స్..బీఆర్ఎస్ ను బొంద పెట్టినమని రేపు జరగబోయే ÷నైల్స్ లో మోదీ, అమిత్ షాలను ఓడించాలని సూచించారు. మోదీ తెలంగాణకు రావాల్సిన హక్కులపై నిర్లక్ష్యం వహించారని చెప్పారు. తెలంగాణకు అన్యాయం చేసిన మోదీకి తెలంగాణలో ఓటు అడిగే హక్కు లేదన్నారు. రాజ్యాంగం మార్చేందుకు రిజర్వేషన్లు రద్దు చేయాలని బీజేపీ కుట్ర చేస్తుంటే ట్విట్టర్ టిల్లు ఎందుకు ప్రశ్నించట్లేదని ÷ర్ అయ్యారు. రాజ్యాంగాన్ని మార్చాలని 2020లోనే మోదీ, కేసీఆర్ ఇద్దరు ఎ÷-లాన్ చేసు కున్నారని ఆరోపించారు. రిజర్వేషన్లు రద్దుచేస్తామంటే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో సిరిసిల్లకు పట్టిన చీడను వదిలిస్తామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మోదీ కేడీ కలిసి సర్కార్ పైన కుట్రలు చేస్తున్నారని పదేండ్లు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందని అన్నారు. నల్లమల్ల అడవి నుంచి వచ్చామని అంత ఆశామాశిగా పోమని అన్నారు. కరీంనగర్ ఎంపీగా వెలిచాల రాజేందర్‌ను గెలిపించండని కోరారు.


# బిఆర్‌ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా రాకేశ్ రెడ్డి

- అభ్యర్థిత్వం ఖరారు చేసిన కెసిఆర్

**హైదరాబాద్, మే3(పీపుల్స్ మోటివేషన్):**

నల్గొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ బీఆర్ఎస్ అభ్యర్థిగా ఏనుగుల రాకేశ్ రెడ్డి పేరు ఖరారైంది. శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ అధికారికంగా ప్రకటించారు. గత ఎన్నికలకు ముందు రాకేశ్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఇప్పటికే కాంగ్రెస్ అభ్యర్థిగా చింతపండు నవీన్ అలియస్ తీన్మార్ మల్లన్న పేరు ప్రకటించారు. ఆయన నామినేషన్ కూడా దాఖలు చేశారు. 2021లో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి విజయం సాధించారు. అయితే గతేడాది డిసెంబర్ లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో జనగామ ఎమ్మెల్యేగా పల్లా రాజేశ్వర్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచారు. తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయగా ఉప ఎన్నికలు వచ్చాయి. వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు కేంద్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేసింది. మే 2 నుంచి ప్రారంభమైన నామినేషన్ల స్వీకరణ మే 9 వరకూ కొనసాగనుంది. మే 13వ తేది వరకూ నామినేషన్ల ఉప సంహరణ గడువు ఉండగా, ఈ నెల 27న పోలింగ్ నిర్వహించనున్నారు. జూన్ 5న ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ఉంటుంది.

# ఎమ్మెల్సీగా నామినేషన్ వేసిన తీన్మార్ మల్లన్న





- భారీగా ర్యాలీతో వచ్చి నామినేషన్
- కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి తదితరుల హాజరు
- ఆస్తిని ప్రభుత్వానికి రాసిచ్చిన తీన్మార్ మల్లన్న

**నల్లగొండ, మే3(పీపుల్స్ మోటివేషన్):**

జర్నలిస్ట్, కాంగ్రెస్ యువనేత తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. తాను, తన కుటుంబం పేరిట ఉన్న మొత్తం ఆస్తిని రాష్ట్ర ప్రభుత్వానికి బాండ్ రూపంలో రాసిచ్చి సంచలనానికి తెరలేపారు. నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా నామినేషన్ సందర్భంగా తీన్మార్ మల్లన్న ఈ నిర్ణయం తీసుకున్నారు. తనకున్న రూ.1.50కోట్ల ఆస్తులను ప్రభుత్వానికి అప్పగిస్తున్నట్లు కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ప్రకటించారు. గతంలో ఇచ్చిన మాటకు కట్టుబడి జర్నలిస్ట్ తీన్మార్ మల్లన్న చెప్పిన పని చేసి చూపించారు. తీన్మార్ మల్లన్న (చింతపండు నవీన్ కుమార్) శుక్రవారం నల్లగొండ పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఖమ్మం, నల్లగొండ, వరంగల్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ నుంచి తీన్మార్ మల్లన్న నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన గతంలో ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు. ఏ రాజకీయ నాయకుడు చేయని పని చేసి చూపించారు. తాను రాజకీయాల్లోకి అడుగుపెడితే తన పేరిట, కుటుంబం పేరు మీదున్న ఆస్తులను మొత్తం రాష్ట్ర ప్రభుత్వానికి రాసిచ్చి, పాలిటిక్స్ లోకి వస్తానని గతంలో తీన్మార్ మల్లన్న ప్రకటించారు. శుక్రవారం ఎమ్మెల్సీగా నామినేషన్ వేసే సమయంలో తమ కుటుంబం మొత్తం ఆస్తులను బాండ్ పేపర్ రూపంలో రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించారు. తనపై గతంలో ఎన్ని విమర్శలు వచ్చినా తగ్గలేదు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తన ఆఫీసుపై దాడులు జరిగినా వెనకడుకు వేయని తత్వం తీన్మార్ మల్లన్నది. తాను మాటల మనిషి కాదని, చేతల మనిషినని నిరూపిస్తూ.. గతంలో ఇచ్చిన మాట మేరకు తన కుటుంబం మొత్తం ఆస్తులను రాష్ట్ర ప్రభుత్వానికి రాసిచ్చారు. తన ఆస్తి పత్రాలను మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ద్వారా ప్రభుత్వానికి అప్పగించాలని భావిస్తున్నట్లు పేర్కొన్న తీన్మార్ మల్లన్న.. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి టైమ్ ఇస్తే పత్రాలు సమర్పిస్తానని తెలిపారు. పారదర్శకంగా రాజకీయాలు చేయాలని భావించి తాను ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. నామినేషన్ కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించారు. నల్గొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి గతంలో జరిగిన ఎన్నికల్లో తీన్మార్ మల్లన్న పోటీ చేశారు. కానీ తీన్మార్ మల్లన్న, మరోవైపు ప్రొఫెసర్ కోదండరామ్ ఓట్లు చీల్చారు. కానీ చివరికి అప్పటి అధికార పార్టీ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి గెలుపొందారు. ఆ ఎన్నికల్లో ఇండిపెండెంట్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు 1,49,005 ఓట్లు రాగా, గెలిచిన అభ్యర్థి పల్లాకు 1,61,811 ఓట్లు పోలయ్యాయి. సొంతంగా బరిలోకి దిగినా తీన్మార్ మల్లన్నకు గ్రాడ్యుయేట్స్ భారీగానే ఓట్లు వేశారు. కానీ ఏ పార్టీ సపోర్ట్ లేకపోవడంతో కేవలం 3 శాతం ఓట్ల తేడాతో చింతపండు నవీన్ ఆ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటమిచెందారు. అనంతరం మారిన రాజకీయ పరిణామాలతో తీన్మార్ మల్లన్న కాంగ్రెస్ లో చేరారు. కేసీఆర్ ఓటమి కోసం గతంలో పోరాటం చేసిన ఆయనకు కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఛాన్స్ ఇచ్చింది. ఈసారి రెట్టించిన ఉత్సాహంతో తీన్మార్ మల్లన్న బరిలోకి దిగుతున్నారు.

# నా బస్సు యాత్రతో కాంగ్రెస్, బిజెపి నేతల్లో వణుకు

- అందుకే ఇద్దరు ఒక్కటై నాపై నిషేధం విధించారు
- సమస్యలపై నిలదీస్తుంటే నీళ్లు నములుతున్నారు
- అమిత్ షా ప్రచారాలపై ఇసి ఎందుకు ఆంక్షలు పెట్టదు
- రామగుండం నుంచి బస్సుయాత్ర ప్రారంభించిన కెసిఆర్

**రామగుండం, మే3(పీపుల్స్ మోటివేషన్):**

నా బస్సు యాత్రతో కాంగ్రెస్, బీజేపీ నేతల గుండెలు వణుకుతున్నాయని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. ఇద్దరు కుమ్మక్కై నన్ను నిలువరించాలని నా ప్రచారంపై నిషేధం విధించారు అని కేసీఆర్ తెలిపారు. పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని రామగుండంలో నిర్వహించిన రోడ్ షోలో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు. 48 గంటల తర్వాత నిషేధించబడిన నా గొంతు మళ్లీ మాట్లాడుతుంది. నేను ఏం చేశానని నా గొంతును ఆపారు. ఎందుకోసం నా గొంతను నొక్కేశారు. ఈ రాష్ట్రంలో చేనేత కార్మికులకు ఆర్డర్లు ఇవ్వడం లేదని, గత ప్రభుత్వం ఇచ్చిన ఆర్డర్ల బిల్లులు చెల్లించడం లేదని, నేతన్నలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని బీఆర్ఎస్ నేతలు ప్రశ్నిస్తే.. మీరు మొన్నటిదాకా దొబ్బితన్నది చాలాదా..? అని కాంగ్రెస్ నాయకుడు మాట్లాడిండు. నిరోధ్‌లు, పాపడాలు అమ్ముకోండి అని ఆ కాంగ్రెస్ నేత మాట్లాడారు. చేనేత కార్మికులంటే అలకగా కనబడుతున్నారా..? అని కోపంలో ఒక మాట మాట్లాడాను. రూ. 370 కోట్ల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని విడుదల చేయాలని అడిగితే నిరోధ్‌లు అమ్ముకోండి అంటే కోపంతో ఒక మాట అన్నాను అని కేసీఆర్ తెలిపారు. నేను బస్సు యాత్ర చేపట్టిన తర్వాత కాంగ్రెస్, బీజేపీకి గుండెలు వణుకుతున్నాయి.ఇద్దరు కుమ్మక్కై నిలువరించాలని కుట్ర చేశారు.. ప్రచారంపై బ్యాన్ పెట్టారు. నేను ఇక్కడికి 2 గంటల ముందే ఉంచాను. బ్యాన్ ఉన్నందుకు 8.15 తర్వాత బయటకు వచ్చాను. రాజకీయాల్లో మతం గురించి మాట్లాడటం ఎన్నికల నిబంధనలకు విరుద్ధం. కానీ అమిత్ షా తన చేతిలో దేవుడి బొమ్మ పెట్టుకుని మాట్లాడుతుంటే ఈసీకి కనిపించదు. ప్రధాని మోదీ హిందూవులు ముస్లింలు అని మాట్లాడితే ఈసీకి కనిపించదు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు ఏం చేశావని అడిగితే గుడ్లు పీకి గోలీలు ఆడుతాం, పండవెట్టి తొక్కుతాం అని మాట్లాడితే ఈసీకి కనబడదు. చేనేత కార్మికుల పక్షాన మాట్లాడితే ఈ రకంగా బ్యాన్ చేశారు. ఎన్నికల్లో ఏ పార్టీ గెలవాలనేది ప్రజలే నిర్ణయిస్తారు అని కేసీఆర్ పేర్కొన్నారు.

## అబద్ధాల కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పండి

**మెదక్, మే3(పీపుల్స్ మోటివేషన్):**

అసెంబ్లీ ఎన్నికల్లో అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చి ప్రజలను మోసగించిన కాంగ్రెస్ పార్టీకి పార్లమెంట్ ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెప్పాలని మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. మెదక్ జిల్లా జిల్లా నర్సాపూర్ నియోజకవర్గం కౌడిపల్లి గ్రామంలో నిర్వహించిన రోడ్ షోలో మెదక్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్ రామ రెడ్డి, ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోచారం మాట్లాడుతూ రూ. 500 అదనంగా ఇచ్చి పంట కొనుగోలు చేస్తామని, పంటలకు నిరంతరాయంగా కరెంట్ ఇస్తామని చెప్పి ఎందుకు ఇవ్వడం లేదని ఆరోపించారు. రైతులు అప్పు లేకుండా వ్యవసాయం చేసే స్థాయికి ఎదుగాలనే ఉద్దేశ్యంతో కేసీఆర్ రైతు బంధును ప్రారంభించారని వెల్లడించారు. పరిపాలన చేసే సత్తా కాంగ్రెస్‌కు లేదని విమర్శించారు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. వెంకట్ రాంరెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యలు తెలిసిన వ్యక్తిగా ప్రజలకు సేవ చేసేందుకు ఎన్నికల్లో పోటి చేస్తున్నానని పేర్కొన్నారు. ఢిల్లీ నుంచి నిధులు సాధించి ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. నిలకడ లేని వ్యక్తి కాంగ్రెస్ అభ్యర్థి, అబద్దాలు చెప్పే వ్యక్తి రఘునందన్ అని విమర్శించారు.

## ఘట్‌కేసర్‌లో దారుణ ఘటన

**హైదరాబాద్, మే3(పీపుల్స్ మోటివేషన్):**

మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్‌లో దారుణం చోటుచేసుకుంది. అంబేద్కర్ నగర్‌లో ఓ మహిళ ఆస్తి కోసం తన భర్తను గొలుసులతో కట్టేసి చిత్రహింసలు పెట్టింది. పోలీసుల కథనం ప్రకారం.. సెంట్రింగ్ గుత్తేదారు పత్తి నరసింహ, భారతమ్మ దంపతులకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. భార్యపేరిట ఉన్న స్థలంలో ఇంటి నిర్మాణం చేశారు. నిర్మాణం సమయంలో అప్పులు చేశానని, తన పేరిట ఉన్న 115 గజాల ఇంటి స్థలం అమ్మేసి అప్పులు చెల్లిస్తానని చెప్పడంతో దంపతుల మధ్య గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో.. ఏడాది క్రితం భర్త ఇల్లు వదిలి వెళ్లిపోయాడు. అప్పటినుంచి అతని ఆచూకీ లభించలేదు. గత నెల 30న యాదాద్రి జిల్లా పడమటి సోమారంలో భర్త ఉన్నట్టు తెలుసుకున్న భార్య.. ఇద్దరు కుమారులతో కలిసి నరసింహను బలవంతంగా ఘట్‌కేసర్‌లోని ఇంటికి తీసుకొచ్చారు. గదిలో ఇనుప గొలుసులతో బంధించి తాళం వేశారు. ఇంటి స్థలం తన పేరిట రిజిస్ట్రేషన్ చేయాలని భర్తను చిత్రహింసలకు గురిచేస్తున్నారు. ఆ దృశ్యాన్ని స్థానికుడు రహస్యంగా చరవాణిలో చిత్రీకరించి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో ఇంటికి వెళ్లిన పోలీసులు.. బంధీగా ఉన్న నరసింహ ఇనుప గొలుసులు తొలగించి ఠాణాకు తీసుకెళ్లారు. భార్య భారతమ్మ, కొడుకులు గణెళిష్, రాజులపై కేసు నమోదు చేశామని పోలీసులు తెలిపారు.

# స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు

**ముంబై, మే3(పీపుల్స్ మోటివేషన్):**

కొద్ది రోజులుగా పెరుగుతున్న బంగారం ధరలు దిగి వస్తున్నాయి. అమెరికాలో ద్రవ్యోల్బణం ఆందోళనకరంగానే కొనసాగుతుండటంతో యూఎస్ ఫెడ్ రిజర్వు వడ్డీరేట్ల తగ్గింపు జాప్యం అయ్యే సంకేతాలు కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో శుక్రవారం దేశ రాజధానిలో తులం బంగారం (24 క్యారట్లు) ధర రూ.350 తగ్గి రూ.72 వేల వద్ద ముగిసిందని హెచ్డీఎఫ్సీ సెక్యూరిటీస్ తెలిపింది. గురువారం తులం బంగారం (24 క్యారట్స్) ధర రూ.72,350 పలికింది. మరోవైపు కిలో వెండి ధర రూ.83,500 వద్ద స్థిరంగా కొనసాగుతున్నది. అమెరికా ద్రవ్యోల్బణం ఆందోళనకర స్థాయిలో కొనసాగడంతోపాటు మధ్యప్రాచ్యంలో హమాస్, ఇజ్రాయెల్ మధ్య కాల్పుల విరమణ అవకాశాలు తగ్గాయి. దీంతో ఇన్వెస్టర్లు తమకు ఆల్టర్నేటివ్ పెట్టుబడి మార్గంగా బంగారాన్ని పరిగణిస్తున్నారని సౌమిల్ గాంధీ వెల్లడించారు. మరోవైపు అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ బంగారం ధర స్వల్పంగా పెరిగి 26.50 డాలర్ల వద్ద ముగిసింది. మరోవైపు, మల్టీ కమొడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో జూన్ డెలివరీ బంగారం కాంట్రాక్ట్స్ తులం ధర రూ.100 తగ్గి రూ.70,636 వద్ద ముగిసింది. అంతర్జాతీయంగా న్యూయార్కులో ఔన్స్ బంగారం ధర 0.05 శాతం తగ్గి 2308.40 డాలర్ల వద్ద స్థిర పడింది. 'ఢిల్లీ మార్కెట్లో 24 క్యారట్ల బంగారం తులం ధర గురువారంతో పోలిస్తే శుక్రవారం రూ.350 తగ్గి రూ.72,000 వద్ద కొనసాగుతున్నది' అని హెచ్డీఎఫ్సీ కమోడిటీస్ సీనియర్ అనలిస్ట్ సౌమిల్ గాంధీ తెలిపారు. అంతర్జాతీయ మార్కెట్లో కామెక్స్ లో స్పాట్ గోల్డ్ ఔన్స్ ధర.. క్రితం సెషన్ తో పోలిస్తే ఏడు డాలర్లు తగ్గి 2,297 డాలర్ల వద్ద ముగిసింది.

తెలుగు దినపత్రిక

పీపుల్స్ మోటివేషన్
People's Motivation

శనివారం । మే । 04 । 2024

జనరల్ న్యూస్ 07

# సిఎం రేవంత్ సవాల్ స్వకీరిస్తున్నా

- ఆరు గ్యారెంటీలు..రుణమాఫీ చేయాల్సిందే
- అప్పడే రాజీనామాతో సిద్దంగా ఉంటా
- సిద్దిపేటలో సిఎం రేవంత్‌కు సన్మానం చేస్తా
- సిద్దిపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు

**సిద్దిపేట, మే3(పీపుల్స్ మోటివేషన్):**

సీఎం రేవంత్ రెడ్డి సవాల్‌ను స్వీకరిస్తున్నట్లు మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు మరోసారి స్పష్టం చేశారు. పంద్రాగస్టులోగా ఆరు గ్యారెంటీలు, రూ. 2 లక్షల రుణమాఫీ అమలు చేస్తే.. రాజీనామా చేస్తానని ఆయన తేల్చిచెప్పారు. సిద్దిపేటలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడారు.కాంగ్రెస్ బాండ్ పేపర్ బౌన్స్ అయిందన్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోకపోతే సీఎం రేవంత్ రెడ్డి రాజీనామా చేస్తారా..? అని హరీశ్‌రావు ప్రశ్నించారు.ప్రెస్ అకాడమీ చైర్మన్ వద్ద ఇద్దరి రాజీనామాలు ఉంచుదాం. రేవంత్ రెడ్డి రాజీనామా లేఖ ఇచ్చిన 10 నిమిషాల్లోనే తన రాజీనామా లేఖ పంపిస్తాను. స్పీకర్ ఫార్మాట్‌లోనే రాజీనామా లేఖ అందజేస్తాను. పంద్రాగస్టు లోగా ఆరు గ్యారెంటీలు, రుణమాఫీ చేస్తే రాజీనామా ఆమోదించుకుంటాను. ఆ తర్వాత సిద్దిపేటకు రేవంత్ రెడ్డిని పిలిపించి శాలువాతో సన్మానం చేస్తానని పేర్కొన్నారు. వందరోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ.. ఆ గడువు దాటిపోయినా పత్తా లేదన్నారు. ఇప్పుడేమో పంద్రాగస్టు లోగా చేస్తామని చెబుతున్నారు. పదవుల కోసం చిల్లర రాజకీయాలు చేయడం తనకు అలవాటు లేదన్నారు. రాష్ట్రాన్ని తెచ్చింది సిద్దిపేటనే.. తెలంగాణ రావడానికి కేసీఆరే కారణం. తెలంగాణకు, కేసీఆర్‌కు రేవంత్ రెడ్డి రుణపడి ఉండాలన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి జరగలేదని రేవంత్ రెడ్డి చెప్పడం పచ్చి అబద్దం.. ఇది ప్రజలందరికీ తెలుసు అని హరీశ్‌రావు పేర్కొన్నారు.తెలంగాణ తెచ్చిందే సిద్దిపేట .. సిద్దిపేట లేకుంటే తెలంగాణ వచ్చేది కాదన్నారు. అభివృద్ధి అంతా మెదక్ లోనే జరిగిందన్న సీఎం రేవంత్ రెడ్డి...ఇపుడు సిద్దిపేటకు బీఆర్ఎస్ చేసిందేమి లేదంటున్నారని ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి సీఎం అయ్యాడంటే సిద్దిపేట పుణ్యమేనని చెప్పారు. తన చాలెంజ్ ను సీఎం రేవంత్ ఇప్పటికీ స్వీకరించలేదన్నారు. ఆరుగ్యారంటీలు అమలు చేస్తే రాజీనామా చేయడానికి సిద్దమని మరోసారి చెప్పారు. పదవుల కోసం విలువలు లేని రాజకీయాలు చేయనన్నారు .తన పదవి కంటే ప్రజల మేలే ముఖ్యమన్నారు. రేవంత్ రెడ్డి నాడు బాండ్ పేపర్లు, ఇపుడు గాడ్ ప్రామిస్ లు చేస్తున్నారని చెప్పారు. ఒకరు దేవున్ని చూయించి మరొకరు దేవునిపై ఒట్టేసి ఓట్లడుగుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగం కుదేలయ్యిందన్నారు హరీశ్ రావు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక భూములు విలువ బాగా పడిపోయాయని.. రాష్ట్రం




దివాల తీసిందని ముఖ్యమంత్రి అనడంతో పెట్టుబడులు రాకుండా పోయాయన్నారు. దీంతో రాష్ట్ర ఆదాయం పడిపోయిం దన్నారు.



# చంద్రబాబు మేనిఫెస్టోలో కానరని పెన్షన్



(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. సూపర్6 పేరుతో మొదట మినీ మేనిఫెస్టో ప్రకటించిన చంద్రబాబు, ఆ తర్వాత కూటమి ఉమ్మడి మేనిఫెస్టోలో పెన్షన్ హామీని 5వ పేజీకి షిఫ్ట్ చేశాడు. కాగా, నిన్న ఇచ్చిన ఒక పత్రికా ప్రకటనలో సూపర్6 హామీల్లో పెన్షన్ హామీ లేకపోవడాన్ని ఉద్దేశిస్తూ జగన్ ఈ వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు మేనిఫెస్టో మాయలను నమ్మొద్దని, గతంలో చంద్రబాబు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి కూడా నెరవేర్చలేదని అన్నారు.ఒక్క నెల ఓపిక పడితే, మళ్ళీ సీఎంగా ప్రమాణ స్వీకారం చేస్తానని, పెన్షన్ మళ్ళీ ఇంటికే వస్తుందని జగన్ అన్నారు. చంద్రబాబును నమ్మడమంటే చంద్రముఖిని నిద్రలేపినట్టేనని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన పల్నాడు జిల్లా పెదకూరపాడు క్రోసూరు సెంటర్‌లో బహిరంగ సభలో మాట్లాడుతూ చంద్రబాబు మూడు సార్లు సీఎంగా పనిచేశారని చెప్పుకుంటారు.. చంద్రబాబు పేరు చెబితే ఒక్క మంచైనా గుర్తొస్తుందా? అంటూ ప్రశ్నించారు. గతంలో ఎన్నడూ చూడని పాలనను 59 నెలల్లో చూశారు. జగన్‌కు ఓటు వేస్తే పథకాలన్ని కొనసాగింపు. అదే చంద్రబాబుకు ఓటు వేస్తే పథకాలన్నింటికి ముగింపే. విశ్వసనీయతకు మరోసారి ఓటేసేందుకు మీరంతా సిద్ధమా?. గతంలో లేని విధంగా విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చా. రూ.2 లక్షల 70 వేల కోట్లు పేదల ఖాతాల్లో వేశాం. 31 లక్షల ఇళ్ల పట్టాలు అక్కా చె÷-లలెమ్మల పేరుపై రిజిస్ట్రేషన్ చేశాం. ప్రభుత్వ బడుల రూపురేఖలు మార్చా. మీ ఓటు ఐదేళ్ల భవిష్యత్తు అని సీఎం జగన్ పేర్కొన్నారు. 2014లో ఇచ్చిన హామీల్లో ఒక్కటైనా అమలు చేశారా?. పిల్లల చేతుల్లో ట్యాబులు ఎప్పుడైనా మీరు చూశారా?. అమ్మఒడి, విద్యాదీవెన, వసతి, దీవెన, ఆసరా, చేయూత, కాపునేస్తం లాంటి పథకాలు చూశారా?. గతంలో మేనిఫెస్టో పేరుతో ఎలా మోసం చేశారో అందరూ చూశారు 2014లో మేనిఫెస్టోను నమ్మి కూటమికి ఓటు వేశారు?. ఒక్కరికైనా రైతు రుణమాఫీ చేశారా?. అర్హులైనవారికి పక్కా ఇళ్లు అన్నారు.. ఒక్కరికైనా సెంటు స్థలం ఇచ్చారా?. సింగపూర్ మించి అభివృద్ధి చేస్తానని అన్నారు.. జరిగిందా?. ఆడబిడ్డ పుడితే రూ.25 వేలు డిపాజిట్ చేస్తానన్నాడు.. చేశాడా?. ఇంటికో ఉద్యోగం అన్నాడు.. ఇచ్చాడా?' అంటూ చంద్రబాబును సీఎం జగన్ నిలదీశారు. జరగబోయే ఈ ఎన్నికలు మీరు వేసే ఓటు మీ ఇంటింటి భవిష్యత్తును, పథకాల కొనసాగింపును నిర్ణయిస్తుంది. సాధ్యం కాని హామీలతో బాబు ఇచ్చిన మేనిఫెస్టోకు అర్థం ప్రజలను మోసం చేయడమే. చంద్రముఖి నిద్ర లేస్తే గతంలోలాగే మీ రక్తం తాగేందుకు ఇంటింటికీ వస్తుంది. బాబు మోసాలను ఓడించడానికి, పేదలను గెలిపించడానికి, విలువలు, విశ్వసనీయతకు ఓటు వేయడానికి మీరంతా సిద్ధమేనా?. మీరు జగన్‌ను నమ్మి అధికారం ఇచ్చినందువల్ల గత ఐదేళ్లలో ప్రతి ఒక్క రంగంలోనూ విప్లవాత్మక మార్పులు తేగలిగాం' అని సీఎం జగన్ పేర్కొన్నారు. 2,31,000 ప్రభుత్వ ఉద్యోగాలు 59 నెలల కాలంలోనే ఇచ్చాం. అక్కచెల్లెమ్మలకు 31 లక్షల ఇళ్ల పట్టాలు, 21 లక్షల ఇళ్ల నిర్మాణం ఈ 59 నెలల్లోనే జరుగుతోంది. మేనిఫెస్టోకు విశ్వసనీయత తెచ్చి 99? అమలు జరిగింది ఈ పాలనలోనే. ప్రభుత్వ బడులు మారాయి, పిల్లల చదువులు మారాయి. లంచాలు లేని వివక్షలేని ఇంటివద్దకే పాలన, పెన్షన్, పౌరసేవలు, పథకాలు గతంలో ఎప్పుడూ లేవు' అని సీఎం జగన్ వివరించారు. ఒక్క నెల ఓపిక పట్టండి.. మీ బిడ్డ ప్రమాణస్వీకారం చేసిన వెంటనే తొలి సంతకం పెడతా.. వాలంటీర్లు మళ్లీ మీ ఇంటికే వచ్చి పెన్షన్ ఇస్తారని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన ప్రకాశం జిల్లా కనిగిరి బహిరంగ సభలో మాట్లాడుతూ, ఈ ఎన్నికలు.. ఐదేళ్ల భవిష్యత్.. జగన్‌కు ఓటేస్తే.. పథకాలు కొనసాగింపు పొరపాటున బాబుకు ఓటేస్తే.. పథకాలకు ముగింపేనన్నారు. రూ.వెయ్యి పెన్షన్‌ను రూ.3వేలు చేసింది మీ బిడ్డ జగన్. 39 లక్షల మందికి మాత్రమే బాబు పెన్షన్ ఇచ్చాడు.. మీ బిడ్డ జగన్.. 66 లక్షల మందికి పెన్షన్ ఇస్తున్నాడు. లంచాలు, వివక్ష లేకుండా ఇంటి వద్దకే పెన్షన్ ఇస్తున్నాం. చంద్రబాబు పాపిష్టి కళ్లు అవ్వాతాతలపై పడ్డాయి. నిమ్మగడ్డతో ఫిర్యాదు చేయించి పెన్షన్ అడ్డుకున్నాడు. బాబు హయాంలో పెన్షన్ల కోసం జన్మభూమి కమిటీలకు లంచాలు ఇవ్వాల్సివచ్చేది. చంద్రబాబు చేసిన పనివల్లే అవ్వాతాతలు ఎండలో బ్యాంకుల చుట్టూ తిరగాల్సి వస్తోంది. ఎవరికీ లంచాలు ఇవ్వాల్సిన పని లేదు.. ఎవరి చుట్టూ తిరగాల్సిన పనిలేకుండా పెన్షన్లు ఇచ్చాం. అవ్వాతాతలకు ఇంటికే రూ.3000 పెన్షన్ పంపించాం అని సీఎం జగన్ పేర్కొన్నారు. పెన్షన్ల విషయంలో అవ్వాతాతలకు అన్యాయం జరిగింది. ఆ నెపాన్ని కూడా దుర్మార్గ చంద్రబాబు మనపై నెడుతున్నాడు. పెన్షన్ల విషయంలో రాజకీయం జరుగుతోంది. మీ జగన్ అధికారంలో ఉంటేనే.. పెంచిన అమ్మ ఒడి. మీ జగన్ అధికారంలో ఉంటేనే.. కాపునేస్తం, ఈబీసీ నేస్తం. మీ జగన్ అధికారంలో ఉంటేనే.. ఆసరా, చేయూత, సున్నా వడ్డీ. మీ జగన్ అధికారంలో ఉంటేనే.. రైతు భరోసా, సున్నావడ్డీ. చంద్రబాబు చేసేవన్నీ మాయలు, కుట్రలు. అప్పుడే సూపర్ సిక్స్‌లో పెన్షన్ హామీని ఎత్తేశాడు. చంద్రబాబును నమ్మడమంటే.. చంద్రముఖిని నిద్ర లేపడమే.. లకలకా లకలకా అంటూ పసుపుపతి రక్తం తాగుతాడు అంటూ సీఎం జగన్ దుయ్యబట్టారు.



## నారాయణ విద్యాసంస్థల గుర్తింపును రద్దు చేయాలి: ఏఐఎస్ఎఫ్







**కర్నూలు, మే 03 (పీపుల్స్ మోటివేషన్):-**

కర్నూల్ పట్టణంలో ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా క్లాసులు నిర్వహిస్తున్న నారాయణ విద్యాసంస్థల గుర్తింపును రద్దు చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు డి .సోమన్న శుక్రవారం డిమాండ్ చేశారు. సోమన్న మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఎండ తీవ్రత ఎక్కువ అవుతున్న నారాయణ విద్యాసంస్థలు మాత్రం అక్రమంగా ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి విద్యార్థుల ప్రాణాలను సైతం లెక్కచేయకుండా క్లాసులు నిర్వహిస్తున్నారని ఆయన అన్నారు. వీటితోపాటు నారాయణ పాఠశాలలో కూడా చాలావరకు అక్రమంగా అడ్మిషన్ నిర్వహిస్తూ పాఠ్యపుస్తకాలను అమ్ముకుంటున్నారని ఇంత జరుగుతున్న జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈవో) కానీ ఏమాత్రం చర్యలు తీసుకోలేకపోవడం సిగ్గుచేటు అయినటువంటి విషయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ కోశాధికారి అశోక్, ఏఐఎస్ఎఫ్ నాయకులు మౌలాలి, దుగ్గన్న , సూరి ,షఫీ, కృష్ణా ,నరేష్, శ్రీను , తదితరులు పాల్గొన్నారు.

## వయనాడ్ ప్రజలను మోసగించడమే

**తిరువనంతపురం, మే3(పీపుల్స్ మోటివేషన్):**

కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ రెండోసారి లోక్‌సభ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయడంపై సిపిఐ నేత అన్నీరాజా అబ్యంతరం తెలిపారు. వాయనాడ్ లోక్‌సభ స్థానం నుంచి రాహుల్ గాంధీ ప్రత్యర్థిగా అన్నీ రాజా పోటీ చేశారు. అక్కడ ఇప్పటికే పోలింగ్ ముగిసింది. ఈ క్రమంలో శుక్రవారం రాహుల్ రాయబరేలి నుంచి నామినేషన్ దాఖలు చేయడంపై తీవ్రంగా స్పందించారు. ఇది అన్యాయమన్నారు. ఈ ఎన్నికల్లో రెండో లోక్‌సభ స్థానంగా రాయ్‌బరేలీని రాహుల్ గాంధీ ఎంచుకుంటున్నారని.. కాంగ్రెస్ పార్టీ వాయనాడ్ ప్రజలకు ముందే స్పష్టం చేసి ఉంటే బావుండేదని అన్నీ రాజా అభిప్రాయపడ్డారు. కనీసం చివరి నిమిషంలో ఈ విధంగా నిర్ణయం తీసుకోవలసి వచ్చిందని వాయనాడ్ ప్రజలకు ఆ పార్టీ వివరణ ఇచ్చినా బావుండేదన్నారు. రెండుచోట్ల పోటీ చేస్తున్నప్పుడు వయనాడ్ ప్రజలకు ముందే ఎందుకు చెప్పలేదన్నారు. అయితే ఈ ఎన్నికల్లో రాహుల్ గాంధీ ఈ రెండు లోక్‌సభ స్థానాల్లో విజయం సాధిస్తే.. ఈ రెండింటికి ఆయన రాజీనామా చేస్తారా? అని అన్నీ రాజా సందేహం వ్యక్తం చేశారు. అయితే ఇది సరైన నిర్ణయం కాదన్నారు. ఇది వారి నైతికతను ప్రశ్నిస్తుందని ఆమె స్పష్టం చేశారు.

## ముస్లింలకు అండగా ఉంటానని మాటిస్తున్నా..

- కర్నూలు టిడిపి అభ్యర్థి టి.జి భరత్
- తెలుగుదేశం పార్టీలో చేరిన 11వ వార్డు వైసీపీ కార్పొరేటర్ ఫరాజ్ ఆలీఖాన్





**కర్నూలు, మే 03 (పీపుల్స్ మోటివేషన్):**

కర్నూలు నియోజకవర్గంలోని ముస్లింలకు సంక్షేమం, అభివృద్ధి అందించేందుకు తాను ముందుండి కృషి చేస్తానని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టి.జి భరత్ అన్నారు. నగరంలోని మాసుంబాషా దర్గా సమీపంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో 11వ వార్డుకు చెందిన వైసీపీ కార్పొరేటర్ ఫరాజ్ ఆలీఖాన్ తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈయనతో పాటు ఆయన సోదరుడు ఫైజల్ ఆలీ ఖాన్, భారీగా మహిళలు, యువత సైతం టిడిపిలో చేరారు. టి.జి భరత్ వీరికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం టి.జి భరత్ మాట్లాడుతూ ఎలాంటి షరతులు లేకుండా కేవలం నాపై నమ్మకంతో కార్పొరేటర్ ఫరాజ్ టిడిపిలో చేరారని తెలిపారు. అధికార పార్టీలో ఉన్నప్పటికీ ప్రజలకు పనులేమీ చేయలేని పరిస్థితిలో కార్పొరేటర్లు ఉన్నారని చెప్పారు. ఈ ఐదేళ్లలో తమ పార్టీ నుండి కార్పొరేటర్లు, కీలక నాయకులు ఎవ్వరూ పార్టీని విడిచి వెళ్లలేదన్నారు. అయితే వైసీపీ నుండి తమ పార్టీలోకి కార్పొరేటర్లు, కీలక నాయకులు వచ్చేస్తున్నారన్నారు. ఐదేళ్లపాటు ప్రజలను ఇబ్బందులకు గురిచేసిన వైసీపీని రాష్ట్రం నుండి తుడిచిపెట్టేయాలన్నారు. ఇక కర్నూల్లో పదేళ్లుగా తాము అధికారంలో లేకపోయినా ప్రజలకు సేవ చేస్తూనే ఉన్నామన్నారు. అయితే అధికారంలో ఉంటే అభివృద్ధి పనులు ఎక్కువ చేసేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. తనకు ఒక్క అవకాశం ఇచ్చి ఎమ్మెల్యేగా గెలిపించాలని టి.జి భరత్ ప్రజలను కోరారు. తనను గెలిపిస్తే మసీదులను కూల్చేస్తామన్న తప్పుడు ప్రచారాన్ని టి.జి భరత్ ఖండించారు. ప్రజలకు సేవ చేసేందుకు రాజకీయాల్లో ఉంటున్న తాము ఎప్పటికీ ముస్లింలకు కీడు చేయాలని ఆలోచించిన దాఖలాలు లేవన్నారు. ఎన్నికలప్పుడు ఓట్ల కోసం చేసే ఇలాంటి వ్యాఖ్యలు నమ్మొద్దని ఆయన ముస్లింలను కోరారు. తెలుగుదేశం ప్రభుత్వం వస్తే ముస్లిం మైనారిటీలకు మేలు జరుగుతుందని చెప్పారు. తమ పార్టీ ప్రకటించిన మేనిఫెస్టోలో ముస్లింల కోసం ఎన్నో మంచి సంక్షేమ పథకాలు ఉన్నాయని వివరించారు. హజ్ యాత్రకు వెళ్లే ఒక్కో ముస్లింకు రూ.1 లక్ష సాయంచేస్తామన్నారు. ఇమామ్, మౌజన్‌లకు ప్రతి నెలా రూ. 10 వేలు మరియు రూ.5 వేలు గౌరవ వేతనం ఉంటుందన్నారు. నూర్ బాషా కార్పోరేషన్ ఏర్పాటుచేసి ప్రతి ఏటా రూ. 100 కోట్లు కేటాయిస్తామని.. మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా రూ. 5 లక్షల వరకు వడ్డీలేని రుణాలు ఇస్తామన్నారు. ప్రజలందరూ తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జి మెహబూబ్ ఖాన్, టిడిపి మైనారిటీ సెల్ రాష్ట్ర కార్యదర్శి జహంగీర్ బాషా, మైనారిటీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ మన్సూర్ ఆలీఖాన్, టిడిపి నాయకురాలు జమీలా బేగం, నౌషాద్, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

తెలుగు దినపత్రిక

పీపుల్స్ మోటివేషన్

People's Motivation

# వినోదాత్మకంగా సాగిన ఆ ఒక్కటీ అడక్కు




ఇటు కామెడీ, అటు సీరియస్ కథలతో అలరించే హీరో అల్లరి నరేష్. కొన్నాళ్ళుగా సీరియస్ కథపై దృష్టి పెట్టిన ఆయన.. తనకు గుర్తింపు తీసుకొచ్చిన కామెడీ జోనర్ లో 'ఆ ఒక్కటీ అడక్కు'తో ఇప్పుడు ప్రేక్షకులు ముందుకు వచ్చారు. మల్లి అంకం ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయమయ్యారు. టీజర్, ట్రైలర్ ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచాయి. ఈ సినిమా కోసం ఈవీవీ క్లాసిక్ టైటిల్ ని వాడుకోవడం మరో విశేషం.గణపతి అలియాస్ గణ (అల్లరి నరేష్) సబ్ రిజిస్టర్ కార్యాలయంలో అధికారి. జీవితంలో స్థిరపడినప్పటికీ తనకి ఇంకా పెళ్లి కాదు. సంబంధాలు వచ్చినట్టే వచ్చి రిజెక్ట్ అవుతుంటాయి. తన తమ్ముడికి కూడా పెళ్లయిపోయింది. కానీ తాను పెళ్లి కోసం ప్రయత్నాలు చేస్తూనే వుంటాడు. చివరి ప్రయత్నంగా హ్యాపీ మాట్రిమోనీని సంప్రదిస్తాడు. అక్కడివారు చూపిన మ్యాచ్ లో గుణకి సిద్ధి (ఫరియా అబ్దుల్లా)తో పరిచయం అవుతుంది. తొలి చూపులోనే బాగా నచ్చుతుంది. కానీ సిద్దికి మాత్రం తనకు ఇంకా తొమ్మిది ఆప్షన్స్ వున్నాయని, అవన్నీ చూశాకే ఒక నిర్ణయానికి వస్తానని గుణని వెయిటింగ్ లిస్టు లో పెట్టేస్తుంది. మరి సిద్ది, గుణతో పెళ్ళికి అంగీకరించిందా? అసలు సిద్ది ఎవరు ? జీవితంలో సెటిల్ అయిపప్పటికీ గణకి వివాహం ఎందుకు ఆలస్యం అవుతుంది ? చివరికి గణ పెళ్లి చేసుకున్నాడా లేదా ? అనేది మిగతా కథ. పెళ్లి అనేది ఒక ఎమోషనల్ బాండ్. ఈ ఎమోషన్ ని క్యాష్ చేసుకొని కొన్ని మ్యాట్రీమోనీ కంపెనీలు ఎలాంటి మోసాలకు పాల్పడుతున్నాయి. పెళ్లి విషయంలో ఎంత జాగ్రత్తగా ఉండలానే అంశాలని వినోదాత్మకంగా చెబుతూనే మంచి సందేశం ఇచ్చిన చిత్రమిది. గణ పెళ్లి చూపులతో మొదలైన కథ ఆహ్లాదకరమైన నవ్వులు పంచుతూ ముందుకు సాగుతుంది. గణ మాట్రిమోనీలో జాయిన్ అవ్వడం, అక్కడ స్కీములు, హీరోయిన్ పరిచయం, ఇవన్నీ హిలేరియస్ గా ముందుకు సాగుతాయి. ఇంటర్వెల్ కు ముందు వచ్చిన ట్విస్ట్ బావుంది. సెకెండ్ హాఫ్ లో మాట్రిమోనీ పేరుతో జరుగుతున్న మోసాలు ఒకొక్కటీ వెలుగులోకి తీసుకురావడం, హీరో, హీరోయిన్ ఎమోషన్స్, చివర్లో కోర్ట్ రూమ్ డ్రామా ఇవన్నీ ప్రేక్షకులకు వినోదం పంచుతూనే ఆలోజింపచేసేలా వుంటాయి. గణ పాత్రలో నరేష్ లుక్ కొత్తగా హుందాగా వుంటుంది. కామెడీ సీన్స్ లో నవ్విస్తూనే ఎమోషనల్ సీన్స్ లో హత్తుకున్నారు. ఫారియా నరేష్ కి జోడిగా యాప్ట్. అందం అభినయయంతో ఆకట్టుకుంది. నరేష్ మరదలి పాత్రలో నటించిన జామీ లివర్ నవ్వులు పంచింది. మురళీ శర్మ, అజయ్, అనీష్ కురువిల్ల, రాజీవ్ కనకాల, రఘుబాబు, గోపరాజు రమణ పరిధిమేర కనిపించారు. గౌతమి జడ్జ్ గా గెస్ట్ రోల్ పోషించారు. గోపిసుందర్ మ్యూజిక్ ఈ సినిమాకి మరో ఆకర్షణ. పాటలు కలర్ ఫుల్ గా చిత్రీకరించారు, నేపధ్య సంగీతం ఎమోషన్ ని ఎలివేట్ చేసింది. కెమరాపనితనం బావుంది. నిర్మాణ విలువలు ఉన్నతంగా వున్నాయి. అబ్బూరి రవి రాసిన మాటలు ఎమోషనల్ గా కనెక్ట్ అవుతాయి. దర్శకుడు మల్లి అంకం వినోదంతో పాటు మంచి సందేశం వున్న సినిమా ఇవ్వడం సక్సెస్ అయ్యాడు.




# పొలిటికల్ డ్రామాగా జితేందర్ రెడ్డి




ముదుగంటి క్రియేషన్స్ పై ముదుగంటి రవీందర్ రెడ్డి నిర్మాతగా ఉయ్యాల జంపాల, మజ్ను సినిమాలతో దర్శకుడిగా గుర్తింపు తెచ్చుకున్న విరించి వర్మ దర్శకత్వంలో పేక మేడలు సినిమాతో నిర్మాతగా బాహుబలి, ఎవరికి చెప్పొద్దు వంటి సినిమాలతో నటుడిగా పేరు తెచ్చుకున్న రాకేష్ వర్రె లీడ్ రోల్ లో నటించిన సినిమా జితేందర్ రెడ్డి 1980 కాలంలో జరిగిన వాస్తవిక సంఘటనలు ఆధారంగా పొలిటికల్ డ్రామాగా ఈ సినిమా తెరకెక్కుతోంది. వైశాలి రాజ్, రియా సుమన్, చత్రపతి శేఖర్, సుబ్బరాజు మరియు రవి ప్రకాష్ ఇతర ముఖ్య పాత్రలో నటించారు. గతంలో ఈ సినిమాకి సంబంధించిన టైటిల్ ఫస్ట్ లుక్ పోస్టర్లు, గ్లిమ్స్, టీజర్ సినిమా పై అంచనాలను పెంచేసాయి. కాగా ఈ సినిమాకి సంబంధించిన ట్రైలర్ రిలీజ్ చేశారు. చిన్నప్పటినుండే సమాజం పట్ల అంకితభావం ఉన్న జితేందర్ రెడ్డి , సమాజానికి ఏదో ఒక మంచి చెయ్యాలి అనే భావంతో పెరుగుతాడు. ఆ లక్షణాలు జితేందర్ రెడ్డితో పాటు పెరిగి, కాలేజీ ఎలక్షన్స్ లో లీడర్ గా ఎదిగి, ఆ తరవాత పోలీసు వ్యవస్థకు దీటుగా, సమాజంలో నక్సలైట్లు చేసే దౌర్జన్యాలకు ఎదురు వెళ్తాడు, ట్రైలర్ మధ్యలో హిందుత్వం వంటి డైలాగ్ లు మరింత ఆశక్తి పెంచేలా ఉన్నాయి.1980' ఒక వ్యక్తి జీవితంలో జరిగే కాలేజీ పాలిటిక్స్, ఆ తరవాత నిజమైన రాజకీయాలు నేపథ్యంలో ఈ కథ సాగుతున్నట్టు ఉంది. మొత్తానికి కంటెంట్ మాత్రం ప్రోమిసింగ్ గా ఉంది, మే 10న 'జితేందర్ రెడ్డి విడుదల కాబోతుంది అని చిత్ర యూనిట్ ట్రైలర్ ద్వారా తెలిపారు. లవ్ స్టోరీస్ డైరెక్ట్ చేసిన విరించి వర్మ ఇలాంటి ఒక యాక్షన్ సినిమా చేసారా అంటే అస్సలు నమ్మేలా లేదు, విరించి దర్శకత్వంలో మరో కోణం ఈ జితేందర్ రెడ్డితో భయటకి వస్తుందేమో చూడాలి.

# యశ్ హీరోగా 'టాక్సిక్'




యశ్ హీరోగా 'టాక్సిక్' చిత్రాన్ని ప్రకటించి చాలా రోజులవుతోంది. దీనికి సంబంధించి అప్‌డేట్స్ రాకపోయినా.. తరచూ ట్రెండింగ్‌లోనే ఉంటోంది. ఇటీవల ఇందులోని హీరోయిన్ల గురించి పలు వార్తలు సోషల్ మీడియాలో వైరల్ కాగా.. తాజాగా దీని షూటింగ్‌కు సంబంధించిన ఓ అప్‌డేట్ నెట్టింట షేర్ అవుతోంది. ఇటీవలే దీని షూటింగ్ ప్రారంభించారని.. ప్రస్తుతం కర్ణాటకలో శరవేగంగా జరుగుతోన్నట్లు సమాచారం. ఈ సినిమాను కూడా 'కేజీఎఫ్' లాగా రెండు భాగాలుగా విడుదల చేయాలని భావిస్తున్నారట. త్వరలోనే దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన రానుందంటున్నారు. ఈ సినిమాలో హీరోయిన్ పాత్ర కూడా ప్రధానమైనది కావడంతో అగ్ర నటీమణులను తీసుకోవాలని చిత్రబృందం బావిస్తోంది. ఇప్పటికే ఇందులో నటించనున్నట్లు ముగ్గురు హీరోయిన్ల పేర్లు తెరపైకి వచ్చాయి. బాలీవుడ్ నటి కరీనాకపూర్, కియారా అద్వాణీ, శ్రుతి హాసన్‌లను పరిశీలిస్తున్నారని జోరుగా ప్రచారం జరుగుతోంది. 'కేజీఎఫ్' లాంటి సూపర్ హిట్ చిత్రాల తర్వాత యశ్ నటిస్తోన్న చిత్రమే 'టాక్సిక్'. ఏ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్ అప్స్.. అన్నది ఉపశీర్షిక. మలయాళీ నటి, దర్శకురాలు గీతూమోహన్ దాస్ దీనిని తెరకెక్కిస్తున్నారు. పాన్ ఇండియా స్థాయిలో భారీ బ్జడెట్‌తో కె.వి.ఎన్. ప్రొడక్షన్స్, మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్ సంస్థలు నిర్మిస్తున్నాయి. యాక్షన్ ప్రియులను అలరించే కథాంశంతో ఇది సిద్ధమవుతోన్నట్లు సమాచారం. 2025 ఏప్రిల్ 10న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది.

# ఓటిటిలోకి వచ్చిన ఫహాద్ ఫాజిల్ మూవీ

ఇటీవల మళయాళం విడుదలై సంచలన విజయం సాధించిన అవేశం చిత్రం ఓటీటీ ప్రేక్షకులను అలరించేందుకు రెడీ అయింది. పుష్ప చిత్రంలో విలన్‌గా ఆకట్టుకున్న ఫహాద్ ఫాజిల్ హీరోగా వచ్చిన ఈ సినిమా ఎలాంటి అంచనాలు లేకుండా విడుదలై కేరళలో రికార్డుల సృష్టించింది. రూ వంద కోట్లకు పైగా కలెక్షన్లు కొల్లగొట్టింది. ఈ ఏడాది ప్రేమలు, మంజమ్మల్ బాయ్స్, ది గోట్ లైఫ్ సినిమాల తర్వాత రూ.100 కోట్ల మార్క్‌ను దాటిన చిత్రంగా పేరు తెచ్చుకుంది. అంతేగాక ఫహద్ కెరీర్‌లోనే ఈ ఘనత సాధించిన మొదటి చిత్రంగా అవేశం చరిత్ర సృష్టించింది. గ్యాంగ్ స్టర్ కథకు కామెడీని, మదర్ సెంటిమెంట్‌ను జోడిస్తూ తెరకెక్కిన ఈ చిత్రం ఆద్యంతం ప్రేక్షకులను వీపరీతంగా అలరించింది. బీటెక్ చదవడానికి కేరళ నుంచి బెంగళూరుకు వచ్చిన ఓ ముగ్గురు మిత్రులను సీనియర్లు ర్యాగింగ్ చేస్తూ ఇబ్బంది పెడుతుంటారు. దీన్ని భరించలేని ఈ ముగ్గురు ఫ్రెండ్స్ ఓ గ్యాంగ్‌స్టర్ ను కలిసి అతని సాయంతో సీనియర్లపై తిరగబడతారు. ఆ తర్వాత నుంచి ఆ గ్యాంగ్‌స్టర్‌తో కలిసిపోతారు. చివరకు ఈ ముగ్గురు మిత్రులు గ్యాంగ్‌స్టర్‌ను చంపేందుకు ఎందుకు ప్లాన్ చేశారనే ఆసక్తికరమైన పాయింట్‌తో సాగుతూ ప్రేక్షకులను కడుపుబ్బా నవ్విస్తుంది. నటుడు ఫహాద్ ఫాజిల్ స్వయంగా సుమారు రూ. 20 కోట్లతో ఈ చిత్రాన్ని నిర్మించగా వంద కోట్లకై పైగా వసూళ్లను రాబట్టింది. అయితే ఇప్పుడు ఈ సినిమా మే 9 గురువారం నుంచి అమెజాన్ ప్రైమ్ వీడియోలో మలయాలంతో పాటు తెలుగు, కన్నడ, తమిళ భాషల్లోనూ స్ట్రీమింగ్‌కు తీసుకు వస్తున్నారు. గతంలో రోమాంచం వంటి సూపర్ మిట్ చిత్రాన్ని అందించిన జీతూ మాధవన్ ఈ సినిమాకు దర్శకత్వం వహించారు.



Printed, Published and Owned by M.RAMESH, H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh State, and Printing at PSR Printers, No.87-569, Beside, Chenchureddy Apartment, Madhava nagar,Kurnool - 518002 District, Andhrapradesh, Published from H.No. H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh, Editor : M.RAMESH, Mob : 8008622746,E-mail : peoplesmotivation22@gmail.com